## తెలంగాణ క్రీడా ప్రాంగణాల లక్ష్యాలను సాధించాలి



అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

16లో..



# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం18, నవంబర్, 2022

16 పేజీలు

# గనులకు గండం



### అంపశయ్యపై సింగరేణి

### ఉరితాళ్లలా మారుతున్న కేంద్రం విధానాలు

### తెలంగాణలో చిన్నబోతున్న సిరుల తల్లి

2 లో..

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలని సింగరేణి కాలరీస్ సంస్థ పేరు రానున్న కాలంలో మాయం కానుంది. కేంద్ర ప్రభుత్వం తాను రూపొందించిన విధానాలు ఆ దశలోనే అమలు జరుగుతున్నాయి. సింగరేణి సంస్థను నిజంగానే కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం లేదు. ఎందుకంటే ఇటీవల రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)ను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఆ సందర్భంగా రామగుండం వచ్చిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ సింగరేణి కార్మిక వర్గం సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు గనులను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తారని ప్రచారం ఉధృతంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి ఆ బహిరంగ సభలో ఒక క్లారిటీ మాత్రం ఇచ్చారు.

---

### పునాదులు కదలక ముందే

## చక్కదిద్దండి



2లో..

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్:

మత్తుఅనేది ఏదైనా అంటే మద్యం కావచ్చు, సిగరెట్, గుట్కాలు, డ్రగ్స్, గంజాయి ఇంకా బాగా ఏ మత్తు పదార్థాలైనా ప్రమాదమే మత్తులో మునిగితే దేశభవిష్యత్తే ప్రమాదంలో పడుతుంది. ఏదేశ అభివృద్ధి అయినా ఆదేశ విద్యాభివృద్ధి పైననే ఆధాపడి ఉంటుంది.

---

### వైన్స్‌లో నిల్

## బెల్టుల్లో ఫుల్



- బ్రాందీషాపులను తలపిస్తున్న బెల్టుషాపులు
- షాపుల్లో సరుకుంతా బెల్టుషాపుల్లోకి తరులుతున్న వైనం
- బ్రాందీషాపుల్లో దొరకని బీర్లు, బెల్టు షాపుల్లో అధిక ధరలకు లభ్యం
- బ్రాందీషాపులకు సైడ్ బిజినెస్ చేస్తున్న బెల్టులు

నెల్లికుదురు, ప్రభాతవార్త:

తొర్రూరు డివిజన్‌లో అక్రమ మద్యం జోరుగా సాగుతుంది. ప్రభుత్వ నిబందనల ప్రకారం ఉదయం 10గంటల నుండి సాయిత్రం 10గంటల వరకు మాత్రమే ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిన మద్యం దుఖాన్లలో మద్యాన్ని విక్రయించాల్సి ఉండగా అందకు విరుద్ధంగా సమయపాలన లేకుండాను మద్యంను విక్రయిస్తున్నారు. నాణ్యమైన మద్యంకు బదులు నకిలి మందుకూడ సరఫరా అవుతున్నట్లు మద్యం ప్రియులు అరోపిస్తున్నారు.

2 లో..

---

## సందు దొరికితే భూ కబ్జాలే



2లో..

### అధికారం అంగబలం ఉంటే చాలు ఏదైనా సాధ్యమే

### మానుకోట నడిబొడ్డున మాయమవుతున్న ప్రభుత్వ భూమి

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:

కొంతమందికి ఆర్థిక బలం, అధికార బలం, అంగబలం పుష్కలంగా ఉన్నట్లయితే వాటిని ఉపయోగించుకొని ఎక్కడ కొంచెం సందు దొరికితే చాలు తన పలుకుబడితో ప్రైవేట్ భూములనే ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేస్తుంటారు. ఇలాంటి సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం వెనుక భాగంలో గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రజల త్రాగునీటి కోసం ప్రభుత్వం బావిని త్రవ్వించింది.

## పునాదులు కదలక ముందే చక్కదిద్దండి

(మొదటి పేజీ తరువాయి..)

విద్యాబివృద్ధిలో ఉన్నతంగా ఎదిగి దేశ తన కుటుంబ అర్థిక పరిస్థితిని మెరుగు పరుచుకోవడంతోపాటు దేశ అర్థికాభివృద్ధిలో పాలుపంచుకోవాల్సిన భవిష్యత్‌ను చిన్నతనంలోనే ముత్తుకు బానిసలు కావడంతో ముందుకు పోలేక ఈ మత్తుతోనే నిలిచిపోయే పరిస్థితులు ఏర్పతున్నాయి. బడికిపోయి చదువుకోవాల్సిన పిల్లలు మత్తువైపుగా నడకలు పడటం అందోళన కలిగిస్తుంది. మహబూబాబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో చదువుతున్న 9వతరగతి విద్యార్థులు కత్తులు పట్టుకుని పాఠశాలలోకి రావడం రెండు గ్రూపులుగా ఏర్పడి గర్షణలు పడటం ఇందులోనే విద్యార్థులు మత్తుకు బానిసలు కావడం కొందరు మత్తులోఉండి తరగతి గదిలోనే పడుకోవడం జరుతుంది. చివరికి శృతిమించి రాగానే పడుకోవటం నాలుగు గోడలమద్యనే దాచాలనిచూసినా, అది సాద్యం కాలేదు మత్తుతో పాటు కత్తులు కోట్లాటలు బయటకు పొక్కటంతో పాఠశాల హెచ్‌యం తప్పనిసరి పరిస్థితిలో ముగ్గురికి టీసీలు ఇచ్చిపంపించారు. అయితే టిసీలు తీసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులపైనే ఆగ్రహం వ్యక్తం చేస్తూ కేవలం ఈ ముగ్గురేనా ఎంతమంది పిల్లలుతప్పుచేశారో అందరికి టీసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. బడి అంటేనే దేవాలయం ఈదేవాలయంలోకి విషపునాగువలే ఈమత్తు జొరబడి పిల్లల భవిష్యత్తును కభళిస్తుంది. దేశ భవిష్యత్‌కు పునాదిరాళ్లు వీరే. నేటి బాలలే రేపటి బావిబారత పౌరులు దేశ భవిష్యత్‌కు కీలకం వీరే ఈ పిల్లలే ఉన్నతంగా చదివి ఎదిగి ప్రపంచంలోలనే నెంబరు వన్‌గా అన్ని రంగాలలో దూసుకుపోవాలి అంటే అందుకు యువత ఉంటేనే సాధ్యం ఇది చరిత్ర. చిన్న తనం నుండి ఏమార్గంలో ప్రయాణం చేస్తే అటువైపుగానే అడుగులు పడుతాయి. ఈ విషయంలో తల్లిదండ్రులు, ఉపాద్యాయుల పాత్ర మరవలేనిది. నాలుగు గోడల మద్యచెప్పే విద్యనే రేపటి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసే విదంగా ఉండాలి. విద్యార్థుల్లో ప్రతిభాశక్తి ఒక్కొక్కవిదంగా ఉండవచ్చు వారివారి అభిరుచులకు అనుగుణంగా ఎంచుకుని అందులో శక్తిసామార్థ్యాలను పెంచుకుని మంచిమార్గంలో స్థిరపడాలి. కాని మొగ్గలోనే తప్పటడుగులు పడితే భవిష్యత్తు అంతా అంధకారమే. యువకులు దేశానికి పెట్టుడి ఆ యువతే నిర్వీర్యం అయితే దేశం సంక్షోభంలో పడుతుంది. ఇలాంటి సమయంలో ప్రభుత్వం పైనే బాద్యత ఎక్కువగా ఉంటుంది. కనీసం మత్తుపదార్థాలు రాకుండా కట్టడి చేయడం ముత్తు పదార్థాలను సరఫరా చేసే వారి పట్ల కఠినంగా చట్టాలను అమలు చెయ్యడం భవిష్యత్తులో మత్తు పదార్థాలను సరఫరా చెయ్యకూండా కఠినంగా నిభందనటు అమలు చేయడం కుటుంబాలు కూడా చీదరించుకునే విదంగా ప్రభుత్వం తన పాత్రను పోషించాల్సి ఉంది. ఇదే తరుణంలో ఆటపాటలతో చదువుకుని గొప్పగా ఎదగాల్సిన వారి చేతికి మత్తుపదార్థాలు అందకుండా నిరంతరం నిఘా పెట్టడంతో పాటు ఉపాధ్యాయులతో వారానికి ఒకసారియైనా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతివిద్యార్థి పరిస్థితిపై చర్చిచడం ఏమైనా మార్పుకన్పిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులను పిలిపించి సరిచేసి పిల్లవాడిని సరైన దారిలో పెట్టాల్సిన కర్తవ్యం ఎంతైనాఉంది, కాని కొన్నిచోట్ల ఆదర్శంగా ఉండాల్సిన ఉపాధ్యాయులే తామే తాగి రావడం గుట్కాలు తినడం సిగరెట్లు తాగటం చేస్తున్నారు. రెండురోజులక్రితం మహబూబాబాద్ మున్సిపాల్టీపరిధిలో ఉన్న ముత్యాలమ్మగూడెం అశ్రమపాఠశాలలోని ఉపాధ్యాయుడు తాగి పాఠశాలకు రావడం సోలగటం ఇవ్వన్ని చూసిన పిల్లలు తమ విద్యాభోదన చేసే ఉపాద్యాయుడే తాగి రావడంతో కొందరు పిల్లలు ఆశ్చర్యంగా చూడగా మరికొందరు నవ్వారు. ఇదే ఉపాధ్యాయుడికి కోపం వచ్చింది తాను తప్పుచేస్తే ఏమిలేదు గాని విద్యార్థులు నవ్వినందుకే ఆగ్రహించిన ఉపాధ్యాయుడు చేతికి దొరికిన వారిని దొరికినట్లుగా చితక బాదాడు ప్రవళిక అనేవిద్యార్థినిమెడపై కొట్టడంతో ఈవిషయంను హెచ్‌ఎం దృష్టికి విద్యార్థులు తీసుకొని పోగా సర్ధిచెప్పి పంపింది. అయితే ప్రవళికకు బలంగా తగలటంతో నొప్పి తీవ్రత పెరగటంతో ముందుగా తమవద్దఉన్న టాబ్‌లెట్లను ఇచ్చారు. కాని తగ్గలేదు దీంతో జిల్లాకేంద్రంలోని జనరల్ అస్పత్రికి తరలించారు. అక్కడి నుండి ఇంకా మెరుగైన వైద్యంకోసం ఓ ప్రవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స కొనసాగిస్తున్నారు. ప్రభుత్వమే మండల, జిల్లా స్థాయిలో రిటైర్డ్ హెచ్‌ఎంలతోపాటు సామాజిక కార్యకర్తలు స్వచ్చంద సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులతో ఒక సమన్వయకమిటీ ఏర్పాటు చెయ్యడం అవసరమైతే ఈ సమన్వయకమిటీలో ఉన్నవారికి గౌరవ వేతనంగా ఇచ్చి ఏలాంటి రిమార్కులు రాకుండా చూసే భాద్యతతోపాటు వారినే బాద్యులను చేస్తే ఈ మత్తు నుండి విద్యార్థులను అదేవిదంగా మద్యం తాగి పాఠశాలకు వచ్చే ఉపాధ్యాయులను కూడా కట్టడి చెయ్యవచ్చుననే అభిప్రాయం వ్యక్తమవుతుంది. తక్షణ చర్యలుగా కలెక్టర్, ఎస్‌పి, ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారి తక్షణమే సమావేశం ఏర్పాటు చేసి మూలాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాల్సి ఉంది.

## సందు దొరికితే భూ కబ్జాలే

(మొదటి పేజీ తరువాయి..)

అయితే గత కొన్ని నెలల క్రితం మున్సిపాలిటీ అధికారులు ప్రభుత్వానికి సంబంధించిన స్థలాలలో బావులు ఉండి ప్రజలకు ఉపయోగపడకుండా ఉన్నవాటిని పూడ్చేశారు. అదే మాదిరిగానే సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం వెనుక ఉన్న బావిని కూడా మున్సిపల్ అధికారులు పూడ్చినట్లు స్థానికులు తెలిపారు. కొంతమంది నాయకుల అండదండలతో కొంతమంది దర్జాగా పూడ్చిన బావి స్థలాన్ని కబ్జా చేసి చదును చేశారు. అదే సమీపంలో తొర్రూరు వెళ్లే రోడ్డు నుండి సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం సమీపం నుండి డా॥ మురళీ నాయక్ ఆసుపత్రికి వెళ్లే రోడ్డు వైపు ఉన్న చిన్నపాటి సందుగా ఉన్న స్థలాన్ని కూడా కబ్జా చేశారు. ఇదంతా మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బందితో పాటు కొంతమంది అధికారులకు తెలుసు. అయినా అటువైపు పోయి చూసిన సందర్భాలు లేకపోయినప్పటికీ స్థలాన్ని ఆక్రమించుకొని చదును చేసిన వ్యక్తిపై చర్యలు ఎందుకు తీసుకోవటం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### భూమి కబ్జాకు గురైతే స్వాధీనం చేసుకుంటాం

### మున్సిపల్ కమీషనర్ ప్రసన్న రాణి

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ పరిధిలో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం వెనుక ఉన్న మున్సిపాలిటీ పాత బావికి సంబంధించిన స్థలాన్ని ఆక్రమించినట్లైతే స్వాధీనం చేసుకుంటాం.

## బిసి భవన్ నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం,నవంబర్ 17 ప్రభాతవార్త:**

బిసి భవన్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ ఎన్టీఆర్ సర్కిల్, బైపాస్ రోడ్‌లో నిర్మిస్తున్న బిసి భవన్ నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. రూ. 2 కోట్ల వ్యయ అంచనాతో నిర్మిస్తున్న భవనం స్లాబ్ లెవల్‌కు చేరుకున్నట్లు, పనుల్లో వేగం పెంచాలని ఆయన అన్నారు. అనంతరం బిసి స్టడి సర్కిల్‌లో ఉద్యోగార్థులకు ఇస్తున్న శిక్షణ తరగతులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి, పిఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గనులకు గండం

(మొదటి పేజీ తరువాయి..)

అదేమంటే సింగరేణి కాలరీస్ సంస్థను ప్రైవేట్ పరం కేంద్ర ప్రభుత్యం చేయదు. ఆ ఆలోచన కూడా కేంద్ర ప్రభుత్వానికి లేదని, భవిష్యత్‌లో కూడా ఇలాంటి ఆలోచన భాజాపా ప్రభుత్వానికి రాదని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తేల్చి చెప్పారు. ఇది విన్న కార్మిక వర్గం ఊపిరి పీల్చుకున్నారు. ఇక మా సింగరేణి బొగ్గు గనులు ప్రైవేట్ కావని, దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పెద్ద బహిరంగ సభలో ప్రకటించారని సంతృప్తి చెందారు. వాస్తవానికి ఈ మాటనే కార్మిక వర్గం మంచిగా గమనించాలి. సింగరేణి బొగ్గు బాయిలను ప్రైవేట్ చేయరు. కానీ సింగరేణి కాలరీస్ సంస్థకు కొత్తగా బొగ్గు గనులను కేటాయించరు. ఉన్న గనులు పోవు, మరి కొత్త గనులు రావు. ఈ పరిస్థితులలో సింగరేణి బొగ్గు గనులు ఎంత కాలం మనుగడలో ఉంటాయి అనే కోణంలో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.

### ఇక రానున్న కాలంలో సింగరేణి 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి ఉత్తదేనా ?

ఈ లెక్కన సింగరేణి కాలరీస్ సంస్థలో ఇక రోజు రోజు ఉత్పత్తి సామర్థ్యం పెరగడం కాదు రోజు రోజుకు తగ్గిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ రెగ్యూలేటరీ అథారిటీ (ఎన్ఎండిఆర్ఎ) అని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఒక చట్టాన్ని కూడా తీసుకు వచ్చింది. ఈ రెగ్యూలేషన్ ప్రకారం దేశంలో ఏ రాష్ట్రంలో భూగర్భ ఖనిజ సంపద కలిగి ఉన్న ఆ సంపదను దేశ ప్రజల అవసరాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఆ సంపదను తీసుకునే సర్వ అధికారాలు కేంద్ర ప్రభుత్వం కలిగి ఉంటుంది. అంటే తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు గనుల నిర్వహణ కోసం సింగరేణి సంస్థకు డైరెక్ట్‌గా ఇవ్వకుండా బహిరంగ వేలం వేసి అందులో నిర్ణయించిన ప్రకారం వేరే బొగ్గు ఉత్పత్తి సంస్థలకు అప్పగించే సర్వ అధికారాలు కేంద్ర ప్రభుత్వానికి ఉంటాయి. అంటే రానున్న కాలంలో సింగరేణి కాలరీస్ సంస్థ మాయం అయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జరిగితే అంతా జరిగిపోయాక ఇప్పుడు మన ఆందోళనలు ఎందుకు అని పరిశీలకులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. 2017లో మన పార్లమెంట్‌లో ఈ ఎన్ఎండిఆర్ఎ రెగ్యూలేషన్ వచ్చింది. ఆ రోజులలో మన తెలంగాణ రాష్ట్రం నుంచి పార్లమెంట్ సభ్యులుగా ఆనాడు బోయినపల్లి వినోద్ కుమార్, కల్వకుంట్ల కవిత, బాల్క సుమన్ తదితర ప్రముఖులున్నారు. ఒక పార్లమెంట్‌లో ఏదైనా ఒక చట్టం తీసుకు వచ్చే ముందు పార్లమెంట్ సభ్యులకు ఇరవై రోజుల ముందు ఆ బిల్లుకు సంబంధించిన వివరాలు ఇస్తారు. మరి మన తెలంగాణ పార్లమెంట్ సభ్యులు ఏ విధంగా స్పందించారు దానికి సమాధానం ఏమి వచ్చిందనేది ఆ పార్లమెంట్ సభ్యులు చెప్పాల్సిన అవసరం ఉంది.

## సందు దొరికితే భూ కబ్జాలే

(మొదటి పేజీ తరువాయి..)

అయితే గత కొన్ని నెలల క్రితం మున్సిపాలిటీ అధికారులు ప్రభుత్వానికి సంబంధించిన స్థలాలలో బావులు ఉండి ప్రజలకు ఉపయోగపడకుండా ఉన్నవాటిని పూడ్చేశారు. అదే మాదిరిగానే సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం వెనుక ఉన్న బావిని కూడా మున్సిపల్ అధికారులు పూడ్చినట్లు స్థానికులు తెలిపారు. కొంతమంది నాయకుల అండదండలతో కొంతమంది దర్జాగా పూడ్చిన బావి స్థలాన్ని కబ్జా చేసి చదును చేశారు. అదే సమీపంలో తొర్రూరు వెళ్లే రోడ్డు నుండి సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం సమీపం నుండి డా॥ మురళీ నాయక్ ఆసుపత్రికి వెళ్లే రోడ్డు వైపు ఉన్న చిన్నపాటి సందుగా ఉన్న స్థలాన్ని కూడా కబ్జా చేశారు. ఇదంతా మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బందితో పాటు కొంతమంది అధికారులకు తెలుసు. అయినా అటువైపు పోయి చూసిన సందర్భాలు లేకపోయినప్పటికీ స్థలాన్ని ఆక్రమించుకొని చదును చేసిన వ్యక్తిపై చర్యలు ఎందుకు తీసుకోవటం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### భూమి కబ్జాకు గురైతే స్వాధీనం చేసుకుంటాం

### మున్సిపల్ కమీషనర్ ప్రసన్న రాణి

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ పరిధిలో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం వెనుక ఉన్న మున్సిపాలిటీ పాత బావికి సంబంధించిన స్థలాన్ని ఆక్రమించినట్లైతే స్వాధీనం చేసుకుంటాం.

### వైన్స్‌లో నిల్ బెల్టుల్లో ఫుల్

మద్యం షాపుల్లో మద్యం ఐపోతే 24గంటలు మద్యం సరఫరా (ఎటిఎం మందు)అన్నట్లుగా రోజురోజుకు ఊరు,వాడ,గ్రామ,తండల్లో లెక్కలేనన్నీ బెల్టుషాపులు ఎర్పడుతూ... ఉదయం, రాత్రి, సాయిత్రం, మధ్యాహ్నం అనే తేడా లేకుండా మద్యం ప్రియులకు అహ్వానం పలుకుతున్నాయి. బ్రాండిషాపుల్లో ఉదహారణకు రూ.100దొరికే బీరుపై రూ.140వరకు,అదే విదంగా క్వాటర్‌సీసాపై కూడ రూ.20 అదనంగా అమ్ముతూ మద్యం ప్రియులను దోచుకుంటున్న ఎవ్వరు పట్టించుకునే వారు లేకపోవడం,అధికారుల పర్యవేక్షణ,తనిఖీలు లేకపోవడంతో మద్యం షాపులకు అడ్డుఅదుపు లేకుండా పోతుంది. డివిజన్‌లో ఆరు మండాలాలు ఉండగా వాటిలో తొర్రూరు, నెల్లికుదురు, నర్సింహులపేట,దంతాలపెల్లి,పెద్దవంగర,చిన్నగూడురులు ఉండగా తొర్రూరు మండలంలో 28 గ్రామపంచాయతీలకుగాను ప్రభుత్వ అనుమతి పొందిన బ్రాండిషాపులు 7,2 బార్లు ఉన్నాయి,దీనికి తోడు దాదాపుగా బెల్టుషాపులు 2వందల వరకు,నెల్లికుదురు మండలంలో 36గ్రామపంచాయతీలకు గాను సుమారు 3వందల నుండి 350 వరకు బెల్టుషాపులు,నర్సింహులపేటలో 22 గ్రామపంచాయతీలుగాను 2 బ్రాండిషాపులకు ప్రభుత్వ అనుమతి ఉండగా సుమారు 1వంద బెల్టుషాపులు,దంతాలపెల్లిలో 22 గ్రామపంచాయతీలకుగాను ప్రభుత్వ అనుమతి ఉన్న బ్రాండిషాపులు 2 ఉండగా సుమారు 3వందల వరకు,చిన్నగూడురు 10 గ్రామ పంచాయతీలు 1బ్రాండిషాపు ఉండగా సుమారు 1వంద వరకు బెల్టుషాపులు,పెద్దవంగరలో 20 గ్రామపంచాయతీలు ఉండగా 1బ్రాండిషాపు ఉండగా,సుమారు 200 వరకు బెల్టుషాపులు ఉన్నట్లుగా విశ్వసనీయ సమాచారం.కాగ డివిజన్‌లో ఇంత మద్యం ఏరులైపారుతున్నా అధికారులు పట్టించుకోపోవడంపై ప్రజలు కన్నెర్ర చేస్తు,అసలు మద్యం ఏదో నకిలి మద్యం ఏదో తెలుసుకోలేని స్దితిలో మద్యం ప్రియులు కొట్టుమిట్టాడుతున్నారు.మంచినీరు దొరకని ప్రదేశంలో సైతం మద్యం దొరుకుతున్న వైనంపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారివైపుగా ఒక్క దుబ్బతండా నుండి పాలకేంద్రం వరకే సుమారు 40నుండి 50 బెల్టుషాపులు,అంతేకాకుండా కూరగాయాల మార్కేట్ పరిసరాల్లో సుమారు 3-4వరకు బెల్టుషాపులు ఉన్నట్లు ఉన్నట్లు సమాచారం డివిజన్ కేంద్రంలో రెవిన్యు,పోలీస్ యంత్రాంగం,ఎక్సైజ్ యంత్రాంగం ఉన్నా ఇంత దారునంగా మద్యం ఏరులైపారుతున్న అధికారుల్లో కదిలిక లేకపోవడంపై ప్రజలు అధికారులపై విశ్వాసం కొల్పోయే ప్రమాధం ఉందంటున్నారు.బ్రాండిషాపు హోనర్లు,ఎక్సైజ్ అధికారుల సిండికెట్‌తొనే ధైర్యంగా మద్యం ఎక్కువ ధరలకు విక్రయిస్తూ మద్యం అలవాటుగా మారిన మామ్మల్ని దోచుకుంటున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

బ్రాండిషాపుల్లో దొరకని బీర్లు బెల్టుషాపుల్లో షాపుల్లో అధిక ధరలకు దొరుకుతాయని,బ్రాండిషాపుల్లో లేనప్పుడు బెల్టుషాపుల్లో ఏలా దొరుకుతాయని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు.అదే విదంగా బ్రాండిషాపులనుండి బెల్టుషాపులకు ఎమ్మార్పి కంటే క్వాటర్‌కు రూ.20,హాఫ్‌కు రూ.50,ఫుల్ బాటిల్‌కు రూ.100 ఎక్కువతో విక్రయంతో తమకు బెల్టు షాపుల్లో ఎమ్మార్పి కంటే రూ.40,హాఫ్‌కు రూ.100,ఫుల్ బాటిల్‌కు రూ.150లకు వి క్రయించడంతో తమ జేబులు చిల్లులు పడ్తున్నాయని మందు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తూ,బెల్టుషాపుల్లో కాకుండా బ్రాండిషాపుల్లో ఎమ్మార్పి ధరలకు మందు దొరికెలా చర్యలు చేసట్టి ,బెల్టు షాపులపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### మాముల్లు ముట్టాయికధా,మన కెందుకులే అధికారులకు అశీస్సులతోనే మద్యం జోరా..!

డివిజన్‌లో ఇంత మద్యం దందా నడుస్తున ్న,ఊరు,వాడ,తండా,గల్లిగల్లికి మంచినీరు అన్నట్లుగా మద్యంనీరు పారుతున్న అధికారులు పర్యవేక్షణ లేకపోవడంపై డివిజన్ ప్రజలు అధికారుల పనితీరుపై ఆసహానం వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలో,డివిజన్‌లో అక్రమ వ్యాపారాలు అరికట్టామంటున్న పోలీసు అధికారులకు బెల్టుషాపులు అక్రమ దందా అనేది తెలియడం లేదా,తెలిసినా మరేదైనా తాయత్తు మహిమ ఉందా అనే అనుమానాలను ప్రజలకు ప్రశ్నలు రేకెత్తుతున్నాయి.ఎక్సైజ్ అధికారులు హరితహారంలో తాటి,ఈత మొక్కలను నాటేటపు ్పడు ప్రచార ఆర్భాటంకోరకు తప్ప,ఎక్సైజ్‌శాఖకు చెందిన అక్రమ బెల్టుషాపుల దందాలు నడుస్తుంటే ఏం చేస్తున్నట్లని యావత్తు జిల్లా,డివిజన్,మండల ప్రజలు ఎక్సైజ్‌శాఖ అధికారులు పర్యవేక్షణలేని పనితీరు,నామమాత్రపు పర్యవేక్షణలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## గురిజాలలో వందక్వింటాళ్ల రేషన్

# బియ్యం పట్టివేత

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని గురిజాల గ్రామంలో ధనలక్ష్మి రైస్‌మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన వంద క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గురువారం సాయంత్రం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. ముందస్తుగా అందిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్సు సిఐ రాకేష్ ఆద్వర్యంలో ఆకస్మికంగా గ్రామానికి వెళ్లి తనిఖీలు చేయగా మిల్లులో అక్రమంగా నిల్వ చేసిన వంద క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి మిల్లు యజమానిపై కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా టాస్క్‌ఫోర్సు పోలీసులతో పాటు, సివిల్ పోలీసులు, సివిల్ సప్లై అధికారులు ఎన్ని దాడులు చేసినప్పటికి అక్రమ రేషన్ బియ్యం దందా కొనసాగుతూనే ఉంది. డివిజన్‌లోని పలు గ్రామాల్లో ఉన్న రేషన్ షాపుల ద్వారా వస్తున్న బియ్యాన్ని చిల్లర వ్యాపారస్తులు కొనుగోలు చేసి రైస్‌మిల్లులకు సరఫరా చేస్తున్నారు. రైస్‌మిల్లర్లు ఇదే అదనుగా భావించి అక్రమ వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. నర్సంపేట పట్టణం నుంచి ప్రతి వారానికి ఒక లారీలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని లోడ్ చేసి కేసముద్రం, తొర్రూరు లాంటి ప్రాత్రలతో పాటు ఇతర రాష్ట్రాలకు కూడా తరలిస్తున్నట్లు తెలుస్తోంది.

## విద్యార్థులు మత్తుకు బానిసలు కావద్దు

### బయ్యారం ఎస్ఐ రమాదేవి

బయ్యారం నవంబరు 18 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జడ్‌పిఎస్ఎస్ పాఠశాలలోని విద్యార్థులు మత్తుకు అలవాటు పడుతున్నారనే విషయం వెలుగులోకి రావడంతో ఎస్ఐ. యం.రమాదేవి గురువారం అ పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి కౌన్సిలింగ్ ఇచ్చారు .మత్తుకు విద్యార్థులు బానిసలుగా మారవద్దని మత్తును దరి చేర నివ్వ రాదని విద్యార్థులు క్రమ శిక్షణతో ఉంటూ చదువులో ఉన్నతంగా ఎదిగి మీ తల్లి దండ్రులకు మీరు పుట్టిన ఊరుకు మంచిపేరుతెచ్చుకునే విదంగా ముందుకు సాగా లన్నారు.ఈ చెడు అలవాటు వల్ల మీ జీవితం దెబ్బ తింటుంది అదేవిదంగా తల్లిదండ్రులకు చెడ్డపేరు వస్తుంది .అందు కని విద్యార్థులు గా మీ కర్తవ్యం చదువు వే కీలకంగా ఉండా లన్నారు.ఇంకా విద్యార్థులతో యంఇఒ పూల్‌చంద్, బాలల సంరక్షణ అదికారి నరేస్ తదితరులు మాట్లాడారు.

## అప్పు తీర్చమంటే హత్య చేస్తామని బెదిరింపు

### పోలీసులను ఆశ్రయించిన బాధితులు

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



ఇచ్చిన అప్పు డబ్బులు ఇవ్వమని అడిగితే తమను హత్య చేస్తామని బెదిరిస్తున్నారని ఓ బాదిత దంపతులు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో బ్యానర్ పట్టుకొని నిరసన తెలిపిన సంఘటన గురువారం ఉదయం జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన జనగాం లక్ష్మయ్య అనే వ్యక్తి దుర్గం కన్నయ్య, జనగాం రామస్వామిలకు రూపాయలు 50వేలు అప్పు ఇచ్చారు. తమ అప్పు తీర్చమని అడుగగా బెదిరిస్తున్నారని వాపోయారు. పెద్దమనుషుల సమక్షంలో డబ్బుల కోసం పంచాయతీ పెట్టగా వారి సమక్షంలోనే ఏడాదికి తిరగక ముందే నిన్ను హత్య చేస్తామని వారిద్దరు బెదిరించినట్లు తెలిపారు. అక్కడి నుంచి స్థానిక పోలీస్టేషన్‌కు పోయి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఇసుక లారీలను పట్టుకున్న ఎల్కతుర్తి పోలీసులు

ఎల్కతుర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని స్థానిక పోలీస్టేషన్‌లో పనిచేస్తున్న పోలీసులు అక్రమంగా రాత్రి వేళలో తరళిస్తున్న ఇసుక లారీలను చాకచక్యంగా ఆరు లారీలను పట్టుకొని పోలీస్టేషన్ తరళించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని గుంపుల శివారులో తనుగు కిష్టంపేట గ్రామాల నుంచి హన్మకొండ వరంగల్ హైదరాబాద్ ప్రాంతాలకు తరళిస్తున్నట్లు డ్రైవర్లు తెలిపినట్లు వారు తెలిపారు. అదే విధంగా ఇసుక లారీలను పక్కా సమాచారంతోనే పట్టుకోగా ఒక్కో లారీ ఇసుక ఖరీదు రూ. 50వేలు, మొత్తం 6 లారీలు రూ. 3లక్షలు విలువ గల ఇసుకను పట్టుకన్నట్లు సీఐ శ్రీనివాస్ ఎస్సై పరమేష్ తెలిపారు. పట్టుకన్న లారీలను కోర్టుకు సరెండర్ చేస్తున్నట్లు వారు తెలుపగా స్థానిక పోలీసులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు వెంకన్న, రాజయ్య, లారీ డ్రైవర్లు తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## వింత వ్యాధితో దుక్కిటెద్దు మృతి

### -రోదించిన రైతు కుటుంబం

మహాముత్తారం, నవంబర్ 17, ప్రభాతవార్త



మహా ముత్తారం మండలం లోపి యామన్‌పల్లి గ్రామానికి చెందిన జిముడ మల్లయ్యకు చెందిన దుక్కిటెద్దు వింత వ్యాధితో మృతి చెందింది. 15రోజులుగా మేత మేయకుండ మృతి చెందగా రైతు ఎద్దును గొయ్యి తవ్వి ఖననం చేశారు. దుక్కిటెద్దు మృతి చెందడంతో తనకున్న వ్యవసాయం కుంటుపడుతుందని బాధిత రైతు విలపిస్తూ తెలిపాడు. ఎద్దు విలువ సుమారు రూ. 50వేల వరకు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నుండి ఆర్థిక చేయూతివ్వాలని బాధిత రైతు కుటుంబం కోరింది.

## రవిచంద్రపై ఈడి ఐడి దాడులు

# హేయమైన చర్యే

నల్లబెల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త



మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకుడు, బీసీల ముద్దు బిడ్డ బడుగు బలహీణ వర్గాల ఆశాజ్యోతి వద్దిరాజు రవిచంద్రపై కేంద్ర ప్రభుత్వం ఈడి, ఐటి దాడులు చేయడం హేయమైన చర్య అని మండల మున్నూరు కాపు సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షుడు కస్తూరి రవీందర్ మాట్లాడుతూ గాయత్రి గ్రైనేట్ కంపెని వ్యవస్థాపకులు ఇటీవల కరోనా కష్టకాలంలో ఎన్నో వందల మందికి నేనున్నానంటూ ఆర్థిక సాయం చేసి వెన్నుతట్టిన మహనీయుడు వద్దిరాజు రవిచంద్ర అని ఈ మహోన్నత వ్యక్తిపై కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలో భాగంగా ఈడి ఐటి దాడులు నిర్వహించడం బాదాకరమన్నారు. ఇప్పటికైనా ఇలాంటి సేవా తత్పరులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడటం మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి కొలగాని రామారావు, మండల కోఆర్డినేటర్, మేడిపల్లి సుధాకర్, జంగిలి శంకరయ్య, వెంకట్‌రాజ్, కొండ రవి తదితరులు పాల్గొన్నారు.

## బొందల గడ్డగా మారిన దామెర బోడగుట్ట

### -రెన్యువల్ చేయని లీజు యాజమాన్యం

### -ఆగని బ్లాస్టింగ్ కంకర వ్యాపారం

### -ప్రభుత్వానికి కోట్ల రూపాయల గండీ

ఎల్కతుర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని దామెర గ్రామంలో గత 15 సంవత్సరాల నుంచి బోడగుట్టను పోలట్‌పల్లి గ్రామానికి చెందిన ఆంజనేయ స్టోన్ క్రషర్‌ను పోలటి సరిత భర్త. శ్రీధర్ రావు పేరుమీద లీజుకు తీసుకొని నడిపిస్తున్న క్రమంలో క్రషర్ మొత్తం నిబంధనలకు విరుద్ధంగా ఉండగా బాంబుల బ్లాస్టింగ్ మోతతో చుట్టుపక్కల రైతుల పొలాల్లో రాళ్లుపడి రైతులకు పంటలో సరైన దిగుబడి రాక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నప్పటికీ అధికారులు గానీ గ్రామ అధికారులు మైనింగ్ అధికారులు అటు చూసిన పాపాన పోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోడగుట్ట ఒకప్పుడు పర్యాటక క్షేత్రంగా ఉండే గుట్ట ఈ రోజు బొందల గడ్డగా మారిందని ప్రతి ఒక్క జంతువు ఉండే గుట్టలో నీళ్ల దొరకని కాలంలో గుట్ట పై గుండంలో నీళ్ల పుష్కలంగా దొరుకేవని రైతులన్నారు. ఈ రోజు గుట్టను బ్లాస్టింగ్ చేయడం వల్ల కోతులు కొండెంగలు గుడ్డేలుగులు మొదలగు జుంతువులు వనం విడిచి జనసమూహంలోకి వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే గుట్టనుంచి పెద్ద పెద్ద వాహనాలు రాకపోకలు ఉండడం వల్ల రోడ్డు వైపున ఉన్న ఇండ్లు బీటలు వారుతూ తీవ్ర నష్టం వాటిల్లుతుందని గ్రామస్థులు తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని గ్రామస్థులు తెలిపారు.

## సమీప బంధువు చేసిన మోసానికి

# యువకుడు ఆత్మహత్యాయత్నం

### -పురుగుల మందు తాగుతూ సెల్ఫీ వీడియో చిత్రీకరణ మాజీ ప్రధాని పీవీ స్వగ్రామంలో ఘటన

భీమదేవరపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త



వారసత్వ భూమిపై సమీప బంధువు చేసిన మోసానికి యువకుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. సంఘటన మాజీ ప్రధాని పీవీ స్వగ్రామమైన వంగర గ్రామానికి చెందిన పొన్నాల అజయ్ రెడ్డి (23) అనే యువకుడు తన వారసత్వంగా వస్తున్న వ్యవసాయ భూమి సర్వే నెం. 475లోని నాలుగు ఎకరాల 30గుంటల భూమిలో తనకు రావాల్సిన 23 గుంటల భూమిని తనకు పట్టా చేయకుండా అక్రమంగా పొన్నాల తిరుపతి రెడ్డి పట్టా చేసు కున్నాడని ఆరోపిస్తూ సెల్ఫీ వీడియో చిత్రీకరిస్తూ వ్యవ సాయానికి ఉప యోగించే క్రిమి సంహారకమందు తాగి ఆత్మహత్యాయత్నంకి పాల్పడ్డాడు. తన తల్లి అనారోగ్యానికి గురై దీన స్థితిలో ఉందని తన భూమి తనకు ఇప్పించా లంటూ వీడియోలో తెలిపాడు. తన చావుకు పొన్నాల తిరుపతి రెడ్డి కారణం అని తెలుపుతూ రాసిన లెటర్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. వెంటనే కుటుంబ సభ్యులు స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరళించగా పరిస్థితి విషమించడంతో 108 వాహనంలో ఎంజీఎంకు తరళించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

పరకాల వార్త

# సిట్టింగ్‌లకే పార్టీ టికెట్ - టిఆర్ఎస్

**-ప్రజాభిమానం ఉన్న వారికే..**

**ఇతర పార్టీలు**

**-పరకాల సెగ్మెంట్ ప్రశ్నార్థకం**

**-సిట్టింగ్,ఆశావాహుల్లో కలకలం**




పరకాల-ప్రభాతవార్త

కొద్ది రోజుల క్రితం సెట్టింగ్ ఎమ్మెల్యేలకే తిరిగి పార్టీ టికెట్ ఇస్తామని పార్టీ అధినేత ప్రకటించడం గమనార్హం.అలాగే ఇతర పార్టీలు కూడా ప్రజాభిమానం ఉన్న నేతకే పార్టీ టికెట్ ఇవ్వడం జరుగుతుందని ప్రకటించాయి.దీంతో సిట్టింగ్,అలాగే ఆశవాహుల్లో కలకలం నెలకొంది,ఆయా నేతల్లో గుబులు రాసుకుంది.రాబోయే సార్వత్రిక ఎన్నికలకు ముందస్తు ఉండదని అధికార ప్రభుత్వం స్పష్టం చేసింది.సమారు ఏడాది సమయాం ఉన్న ఎన్నికలకు ముందస్తుగానే రాజకీయ నేతల్లో రాజకీయ వేడి రాజుకుంది.కాగా ఈ క్రమంలో పరకాల సెగ్మెంట్లో ఏ పార్టీ అభ్యర్థి ఎవరో అన్నది ప్రశ్నార్థకంగా మారింది.ప్రదాన పార్టీల్లో టికెట్ ఆశించే ఆశాశాహులు చాలామంది ఉన్నప్పటికీ ప్రస్తుతం తెర మీదికి రావడానికి స ంశయిస్తున్నారని ఆయా పార్టీల వర్గీయులు చెబుతున్నారు.కొందరు నేతలు నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో జరిగే కార్యక్రమాలకు హాజరవుతూ ప్రజల సానిత్యాన్ని సమకూర్చుకొని ప్రయత్నాలు ప్రారంభించడం గమనార్హం.బాధిత కుటుంబాలకు వెళ్లి పరామర్శించడం,కొన్ని సందర్భాలలో ఆర్థిక సాయం అందించి తామున్నామని బరోసా కల్పించడం ఇలాంటి పనులకు శ్రీకారం చుట్టారు.ఆయా ప్రధాన పార్టీలు ముఖ్యంగా ప్రజాభిమాన నేతల గురించి వాకాబు చేస్తున్నట్లు సమాచారం.ప్రస్తుతం విపక్ష పార్టీలలో మాత్రం గతంలో పోటీ చేసిన వారికా లేదా ప్రజాభిమాన నేతకు టికెట్ ఇవ్వాలా అనే మీ మాంసంలో ఉన్నట్లు ఆ పార్టీ వర్గీయులు చర్చికుంటున్నారు.దీంతో పరకాల సెగ్మెంట్లో ఆయా ప్రధాన పార్టీల అభ్యర్థి ఎవరో అన్నది ప్రశ్నార్థకమేనని అంటున్నారు.

## భక్తి శ్రద్ధలతో గ్యార్మి పండుగ వేడుకలు

పరకాల, నవంబర్ 17, ప్రభాతవార్త



గోవిందపూర్ శివారు వాహెద్ నగర్‌లో వెలిసిన హజరత్ సూఫీషా మహమ్మద్ నయీముద్దీన్ అజ్మీర ఖాద్రీ దర్గా ప్రాంగణంలో గురువారం గ్యార్మి షరీఫ్ పండగ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మత సంప్రదాయం ప్రకారం తొలుత జెండాను ప్రతిష్ఠించారు.ప్రత్యేక ప్రార్ధనాలు దర్గా పీఠాధిపతి ఫరిదోద్దీన్ నిర్వహించారు.ఈ వేడుకలలో పరకాల,వరంగల్ చుట్టూ ప్రక్కల ప్రజలతో పాటు హైదరాబాద్,కరీంనగర్, నిర్మల్ ప్రాంతాలకు చెందిన వివిధ దర్గాల పీఠాధీపతులు హాజరయ్యారు.ఆహుతులైన భక్తులకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా చేసిన భోజనాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఉర్సు దర్గా పీఠాధిపతి రబ్బానీ బాబా, గౌసోద్దీన్ రహీం, తాజోద్దీన్, బీయాబాని తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ దేవరాంపల్లి మహిళ గ్రామ కమిటీ ఎన్నిక

**-గ్రామ అధ్యక్షురాలుగా దుర్గం సమ్మక్క**



కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త

కాటారం మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో మహిళ గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు టిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు డా.అలుబాక సుజాత గురువారం తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాలలో మహిళ గ్రామ కమిటీలను ఎన్నుకుంటున్న వారు తెలిపారు.దేవరాంపల్లి గ్రామ మహిళ కమిటీ అధ్యక్షురాలుగా దుర్గం సమ్మక్క, ఉపాధ్యక్షురాలుగా చింతల శ్రీదేవి, ప్రధాన కార్యదర్శిగా జనగాం పద్మ, సంయుక్త కార్యదర్శిగా లింగాల శారధ, ప్రచార కార్యదర్శిగా జిముడ సుగుణ, కోశాధికారిగా జనగాం సమ్మక్క, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈఎన్నిక కార్యక్రమంలో ఎంపిటిసీ బండం రాజమణి, ఉపసర్పంచ్ రాజేంద్రప్రసాద్, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు బోర్లకుంట రాజయ్య, యూత్ అధ్యక్షులు చల్ల లక్ష్మణ్, ముఖ్య నాయకులు మురహరి, గంధం బాలరాజు, సీనీయర్ నాయకులు జిముడా సమ్మయ్య పాల్గొన్నారు.

## రేగులగూడెంలో వరికొనుగోలు కేంద్రం ప్రారంభం

కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త

కాటారం మండలంలోని రేగులగూడెంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో గురువారం వరి కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ దబ్బెట స్వామి చేతుల మీదుగా ప్రారంభించారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా ఉండేందుకు గాను ప్రభుత్వం ద్వారా మద్ధతు ధర పొందాలని కోరారు. రేగులగూడెం సర్పంచ్ దోమ రాహూల్ రెడ్డి, ఎంపిటీసీ బండం రాజమణి, డైరెక్టర్లు జక్కుల అజయ్ కుమార్, ఐలి రాజబాపు, అజ్మీరా రాజు నాయక్, బాసాని హిమాకర్, బండి రమేష్, రైతులు రమేష్, తిరుపతి, మొగిలి, మధుసూదన్, పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**ఎమ్మెల్యే అరూరి రమేష్**

పర్వతగిరి, నవంబర్ 17, ప్రభాతవార్త



దూర ప్రాంతాలకు వెళ్లి మోసపోయే రోజులు పోయాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్నదాతలకు అండగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయని ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మండలంలోని అనంతారం, మాల్యాతండా, ఎనుగల్లు, పర్వతగిరి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా ఉండి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని రైతుభీమా, రైతుబందు, 24గంటల విద్యుత్ సరఫరాతో పాటు ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను తమ గ్రామాల్లోనే ఏర్పాటు చేసి రైతులు ఎదుర్కొనే దళారీ మోసాలను నివారించి, రవాణా ఖర్చులు, వ్యయ ప్రయాసలు తగ్గిస్తుందన్నారు. అనంతరం ఎనుగల్లు చెరువులో మత్స్యశాఖ నుండి చేపపిల్లలు పోసి, క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా కోఆప్టెడ్ సభ్యులు మహ్మద్ సర్వర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు

రాయపర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని బురాన్ పల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్థురి బాపురెడ్డి మాతృమూర్తి కార్థురి యశోద ఇటీవల మరణించగా వారి దశదిన కర్మ వేడుకలో పాల్గొని కుటుంబ సభ్యులను ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ సూదుల దేవేందర్, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రామ్ చందర్, ఎంపీటీసీ బిజ్జల సంధ్య సోమన్న, మండల పార్టీ నాయకులు కార్థురి రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రైతుల శ్రేయస్సు కోసమే కొనుగోలు కేంద్రాలు

రాయపర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త



రైతుల శ్రేయస్సు కోసమే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అన్నారు. గురువారం మండ లంలోని ఊకల్,జగన్నాథఎపల్లి, మొరిపిరాల, కృష్ణాపురం, కాట్రపల్లి, బురహాన్ పల్లి గ్రామాలలో పిఏసిఎస్ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వానాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ కుసుమ సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.దళారులను నమ్మి మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం 24 గంటల ఉచిత కరెంట్,పెట్టుబడి సాయం రైతుబంధు పథకాలను అమలు చేస్తుందని అన్నారు.అనంతరం వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. రాయపర్తి పిఏసిఎస్ ఛైర్మన్ కుందూరు రామ్ చంద్రారెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహానాయక్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గట్టు నర్సింహాచార్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,సర్పంచులు కుంచారపు హరినాథ్, గూడెల్లి శ్రీలత శ్రీనివాస్,అనిరెడ్డి యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఊకల్ గ్రామానికి బస్సు సౌకర్యం పునరుద్ధరించాలి

రాయపర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని ఊకల్ గ్రామానికి తొర్రూరు నుండి(సన్నూర్,ఊకల్,మైలారం,రాయపర్తి) మీదుగా బస్ సౌకర్యం పునరుద్ధరణ చేయాలని గ్రామస్తులు తొర్రూర్ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందించారు. రాయపర్తి పిఏసిఎస్ ఛైర్మన్ కుందూరు రామ్ చంద్రారెడ్డి, సర్పంచ్ కుంచారపు హరినాథ్, గ్రామా పార్టీ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బొడ్డు రంగయ్య, ఉప సర్పంచ్ బైరు యాకయ్య, ముఖ్య నాయకులు సదా శ్రీను, రావుల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమంలో తెలంగాణ అగ్రగామి

**ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ప్రజా సంక్షేమంలో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సంగెం మండలానికి చెందిన 11 మంది కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారులకు హన్మకొండలోని వారి నివాసంలో రూ.11,01,276 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో దూరదృష్టితో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నారని అన్నారు. రాభోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తారని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రతి ఒక్కరు గమనించి సీఎం కేసిఆర్‌కు వెన్నంటి ఉండాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు, బలహీణ వర్గాలకు అం డగానిలు స్తుందన్నారు. తండాలకు నూతన రోడ్లు మంజూరు....ప రకాల నియోజ కవర్గంలోని సంగెం మండలం బిక్కోజుతండా నుండి బాలునాయక్‌తండా వరకు 2 కోట్ల 68లక్షల రూపాయలతో నూతన రోడ్డు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత పాలకులు ఎన్నడు తండాలను పట్టించికోతేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత తండాలను



గ్రామపంచాయతీలుగా మార్చి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. నూతన రోడ్డు మంజూరు చేసినందుకు తండావాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం పురోగతిపై చీఫ్‌విప్ సమీక్షా

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

వరంగల్ ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం సాధించిన పురోగతిపై ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ టిఎస్‌సిఓఎస్‌టి బాధ్యులు మారుపాక నగేష్, విజ్ఞా కేంద్రం ఇంచార్జి ఫీల్డ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్‌లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇన్నోవేషన్ హబ్, అనెక్స్ బిల్డింగ్ సెంటర్‌లో ఎస్సీ అండ్ ఎస్టీ సెల్‌లను ఏర్పాటు చేయడం వంటి పురోగతి అభినందనీయమని చీఫ్‌విప్ సైన్స్ సెంటర్ బాధ్యులను అభినందించారు. జిల్లా కలెక్టర్‌లతో మాట్లాడి జిల్లా మినరల్ నిధుల కింద వివరాలు మరమ్మత్తుల కోసం రూపాయలు పదిలక్షలు మంజూరి చేసినందుకు వారు చీఫ్‌విప్‌కు ధన్యావాదాలు తెలిపారు. పలు అంశాలపై చర్చించేందుకు జిల్లా



కలెక్టర్, కూడా అధికారులతో డీఈవోల సమక్షంలో త్వరలో హనుమకొండలో సమావేశం నిర్వహిస్తామని ఆయన అన్నారు. సైన్స్ సెంటర్‌కు శాశ్వత ప్రాతిపాదికన 8మంది ఉపాధ్యాయులను కేటాయించే ప్రతిపాదినను పరిశీలిచేందుకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణని అభ్యర్థిస్తానని చీఫ్‌విప్ హామి ఇచ్చారు.

## ఘనంగా అయ్యప్పస్వాముల పూజలు

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్పమాలదారులు, భక్తులు అయ్యప్పస్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం కొప్పుల సుమతి సుధాకర్, పలుసం సరోజన, నరసయ్య, సింగిరికొండ రమాదేవి రవీందర్, సింగిరికొండ సురేష్ విజయ దంపతుల వారు మహాఅన్నదాతలుగా ఉండగా ఆయలంలో నామగోత్రలాచే పూజలు నిర్వహించగ అన్నదాతలకి నూతన వస్త్రాలు బహూకరించి మంగళవాయిద్యాల మధ్యన గొప్పగా స్వాగతం పలుకుతూ స్వామివారి పదునెంట్టెంబడి జ్యోతి ప్రజ్వాలనను వెలిగిస్తూ స్వామివారికి పలు రకాల నైవేద్యం స్వామికి సమర్పించగా మాలాదార భక్తులు 500 పై చిలుకు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం



జరిగింది. మాదారపు చంద్రశేఖర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, బాల్నె సర్వేశం, శ్రీరాముల శంకరయ్య, రామచందర్, కపిల్ స్వామి, మొడిదొడ్డి బాబురావు, యాదగిరి, అనిల్, కాట రగు, దేశి సాయి, అన్నదాతలు, విశిష్ట దాతలు, భక్తులు, ఆలయ గుమస్తా, దేశి రాము, అర్చకులు, దేవేష్‌విశ్రాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో పలు ట్రైన్లను నిలుపుదల చేయాలి

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

నెక్కొండ రైల్వే స్టేషన్‌లో శాతవాహన, ఇంటర్‌సిటి, గౌతమి, పద్మావతి, నవజీవన్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి రైలేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చాలా ప్రసిద్ధి చెందిన అన్నారం షరీఫ్‌దర్గాను సందర్శించడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు నెక్కొండ రైల్వే స్టేషన్ నుంచి ప్రయాణిస్తారని అన్నారం షరీఫ్ దర్గాకు సమీపమున నెక్కొండ రైల్వే స్టేషన్ ఉందని ఆ రైల్వే స్టేషన్ గుండా నిత్యం వెళ్లే శాతవాహన, పద్మావతి, ఇంటర్‌సిటి, నవజీవన్, పద్మావతి, గౌతమి ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లను హాల్టు చేయాలని వారు పేర్కొన్నారు. అంతేగాక నెక్కొండ మార్గం గుండా అనేక మంది విద్యార్థులు, ఉద్యోగులు తమ తమ పనుల నిమిత్తం హైదరాబాద్, విజయవాడ వెళ్ళాల్సిన విద్యార్థులు, ఉద్యోగులు వ్యాపారులు సైతంపై రైళ్ల ఆగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పరిశీలించి నెక్కొండ రైల్వే స్టేషన్‌లో అట్టి ఎక్స్‌ప్రెస్‌లో రైళ్లకు నిలుపదల చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర మంత్రికి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

మరిపెడ, నవంబర్ 17, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధి పెద్ద పీట వేస్తూ రవాణా రంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో ఆర్‌అండ్‌బి గృహంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు మండలాలలో, గ్రామాలలో 21 కిలోమీటర్ల బిటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. త్వరలోనే రోడ్ల నిర్మాణాలను చేపడతామని, పార్టీలకతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ఈ సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో దంతాలపల్లి ఎంపీపి ఉమా మల్లారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, లతీఫ్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.




## ఐఈఆర్‌పిఎస్‌లను విద్యాశాఖలో విలీనం చేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



తెలంగాణ సమగ్రశిక్ష విద్యాశాఖలో పనిచేయుచున్న ఇంక్లూజీవ్ ఎడ్యూకేషన్ రిసోర్స్ పర్సన్స్(ఐఈఆర్‌పిఎస్) లను విద్యాశాఖలో విలీనం చేస్తూ ఎస్‌జీటీలుగా గుర్తించాలని ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి పీ.సబితాఇంద్రారెడ్డికి రిప్రెజెంటేషన్ పత్రాన్ని అందించారు. ఈ విషయంపై స్పందిస్తూ త్వరలో జరుగబోయే సబ్‌ప్లాన్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులు, విద్యాశ్రాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, కమీషనర్, విద్యాశాఖ సంచాలకులుతో చర్చించి ఈ విషయంపై పాజిటివ్ నిర్ణయం తీసుకొని, ప్రత్యేకవసరాలు గల్గిన విద్యార్థినీ విద్యార్థులకు విద్యాసేవలించి ప్రత్యేక విషయ బోధకులు (ఐఇఆర్‌పిఎస్)కి తగిన న్యాయం చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంక్లూజీవ్ ఎడ్యూకేషన్ రిసోర్స్ పర్సన్, పిఆర్‌టియు-టిఎస్ ఐఇఆర్‌పిఎస్ యూనియన్ అద్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్ర బాధ్యులు, నర్సింహస్వామి, కపిల్ తదితరులు పాల్గొన్నారు.

## గోపా కార్తీక వనభోజనాల కరపత్రం ఆవిష్కరణ

నర్సంపేట, నవంబర్ 17, ప్రహిదంఇర్ధ



ఆనెత 20న హంటర్ రోడ్డులోని వన విజ్ఞాన కేంద్రంలో 20వ కార్తిక వనభోజనాలు నిర్వహించనున్నట్లు గోపా జిల్లా కోశాధికారి అనంతుల రమేష్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు గురువారం నర్సంపేట గౌడ సంఘాల సభ్యుల సమక్షంలో గురువారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గౌడ అఫిషియల్స్, ప్రొఫేషనల్స్, గీతా కార్మికుల కుటుంబ బంధవులందరు వన భోజన సంబరాల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గిరగాని సాంబయ్యగౌడ్, కార్యదర్శి తాళ్లపెల్లి కుమార్‌గౌడ్, గంప రాజేశ్వర్‌గౌడ్, గోపగాని వెంకటేశ్వర్లుగౌడ్, శీలం వీరన్న,గౌడ్, మద్దెల సాంబయ్యగౌడ్, తండ శ్రీధర్‌గౌడ్, రావుల సారంగంగౌడ్, కొయ్యడి కొమురయ్యగౌడ్, కోల వెంకటేశ్వర్లు, తాళ్లపెల్లి చంద్రమౌళి, పాలకుర్తి కృష్ణ, గండి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గోపా కార్తీక వనభోజనాల కరపత్రం ఆవిష్కరణ

నర్సంపేట, నవంబర్ 17, ప్రహిదంఇర్ధ

ఆనెత 20న హంటర్ రోడ్డులోని వన విజ్ఞాన కేంద్రంలో 20వ కార్తిక వనభోజనాలు నిర్వహించనున్నట్లు గోపా జిల్లా కోశాధికారి అనంతుల రమేష్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు గురువారం నర్సంపేట గౌడ సంఘాల సభ్యుల సమక్షంలో గురువారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గౌడ అఫిషియల్స్, ప్రొఫేషనల్స్, గీతా కార్మికుల కుటుంబ బంధవులందరు వన భోజన సంబరాల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గిరగాని సాంబయ్యగౌడ్, కార్యదర్శి తాళ్లపెల్లి కుమార్‌గౌడ్, గంప రాజేశ్వర్‌గౌడ్, గోపగాని వెంకటేశ్వర్లుగౌడ్, శీలం వీరన్న,గౌడ్, మద్దెల సాంబయ్యగౌడ్, తండ శ్రీధర్‌గౌడ్, రావుల సారంగంగౌడ్, కొయ్యడి కొమురయ్యగౌడ్, కోల వెంకటేశ్వర్లు, తాళ్లపెల్లి చంద్రమౌళి, పాలకుర్తి కృష్ణ, గండి స్వామి తదితరులు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బీజేపి ర్ట్రాష నాయకులు

నెక్కొండ, నవంబర్ 17, ప్రభాతవార్త



రెడ్లవాడ గ్రామ పెద్దలు మాజీ పట్వారీ కర్మిండ్ల చొక్కారావు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటం వద్ద నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటాను అని అబయం ఇచ్చిన బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మదన్‌రావు,డాక్టర్ రాజేశ్వరరావు, నెక్కొండ మండలం బిజెపి నాయకులు దామరచర్ల రామారావు, కాసుల రత్నయ్యా, నాయిని అశోక్, అనిల్ నాయక్, రాకేష్, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వాముల పూజలు

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్పమాలదారులు, భక్తులు అయ్యప్పస్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం కొప్పుల సుమతి సుధాకర్, పలుసం సరోజన, నరసయ్య, సింగిరికొండ రమాదేవి రవీందర్, సింగిరికొండ సురేష్ విజయ దంపతుల వారు మహాఅన్నదాతలుగా ఉండగా ఆయలంలో నామగోత్రలాచే పూజలు నిర్వహించగ అన్నదాతలకి నూతన వస్త్రాలు బహూకరించి మంగళవాయిద్యాల మధ్యన గొప్పగా స్వాగతం పలుకుతూ స్వామివారి పదునెంట్టాంబడి జ్యోతి ప్రజ్వాలనను వెలిగిస్తూ స్వామివారికి పలు రకాల నైవేద్యం స్వామికి సమర్పించగా మాలాదార భక్తులు 500 పై చిలుకు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. మాదారపు చంద్రశేఖర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, బాల్నె సర్వేశం, శ్రీరాముల శంకరయ్య, రామచందర్, కపిల్ స్వామి, మొడిదొడ్డి బాబురావు, యాదగిరి, అనిల్, కాట రగు, దేశి సాయి, అన్నదాతలు, విశిష్ట దాతలు, భక్తులు, ఆలయ గుమస్తా, దేశి రాము, అర్చకులు, దేవేష్‌విశ్రాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మంపేట పల్లెదావఖాన డాక్టర్‌గా పృద్విరాజ్

దుగ్గొండి, నవంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట పల్లె దావఖాన డాక్టర్‌గా పృద్విరాజ్ విధుల్లో చేరారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిపోర్ట్ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందిస్తారన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాదులపై తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు.

## అఖిల భారత ప్రజాతంత్ర సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా వరంగల్ జిల్లా ప్రథమ మహాసభలను ఈ నెల 29న వరంగల్‌లోని శివనగర్ రఘునథ్ భవన్‌లో నిర్వహించడం జరుగుతుందని వాటిని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు గుజ్జుల ఉమా పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. మఖ్య అథితిగా హాజరైన గుజ్జుల ఉమా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారత పేరిట అనేక వాగ్ధానాలు చేసి వాటి అమలులో విఫలమయ్యారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మనువాద భావాజలంతో మహిళా హక్కులను కాలరాస్తుందని అన్నారు. సమాజంలో తమ వంతు పాత్ర పోషించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలపై హింస తీవ్రంగా పెరుగుతుంటే వాటిని అరికట్టల్సినటువంటి ప్రభుత్వాలు రక్షణ చట్టాలను తీసుకొచ్చి వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ఆ చట్టాలను వివరిస్తున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఉన్న మహిళలు అందరినీ ఐక్యం చేసి మహిళా హక్కులే మానవ హక్కులని ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. మహిళాల రక్షణ కోసం తీసుకువచ్చిన చట్టాలు పకడ్బందిగా అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తు మహిళా హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాటాలు రూపొందించడం కోసం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా మహాసభలు జరుగుతున్నాయని మహాసభలను విజయవంతం చేసే విధంగా అందరూ సహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎండీ ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, నాయకురాలు ఉదయగిరి నాగమణి, తాళ్లపల్లి ప్రవళిక, మండల రాధిక, కొలువుల ప్రియాంక, జెట్టి విజయలక్ష్మి, తోటకూరి రజిత, ఉదయగిరి సరిత, మహిళలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

నెక్కొండ, నవంబర్ 17, ప్రభాతవార్త



తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్షులు భూక్య నరేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య హాజరై మాట్లాడుతూ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం కొత్త పిఆర్సి ప్రకారం 19 వేల రూపాయలు అమలు చేయాలని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలైన 51 జీవోను సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆదివారం పండుగ సెలవులు అమలు చేయాలని పీఎస్ ఈ ఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరుతూ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లు ఆవిష్కరణ జరిగింది. ఈ నెల 26,27న నాగర్ కర్నూల్ జిల్లాలో రాఊష మహాసభలు జరుగుతున్నవి. అందకు పంచాయతీ కార్మిక వర్గం అంతా తమ హక్కుల కోసం 26న 12 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లాలో ర్యాలీ మరియు బహిరంగసభ ఉంటుంది. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి లకలపల్లి వీరస్వామి, కోశాధికారి రాజు, దేవేందర్, ఈదునూరి సాయిలు, భాస్కర్, మెరుగు మదర్ సింగం, హైమా, జన్ను సూరమ్మ, బస్కె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయమూర్తికి బార్ అసోసియేషన్ సన్మానం

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



నర్సంపేట జూనియర్ సివిల్ జర్జ్ కోర్టులో పీ.పీ.గా బాధ్యతలు నిర్వహిస్తున్న రాంప్రసాద్‌ను ఇటీవల నిర్వహించిన పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి అదనపు జిల్లా న్యాయమూర్తిగా ఎన్నికైనారు. వారిని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జర్జ్ శిరీష మాట్లాడుతూ మన కోర్టులో పీపీగా కొనసాగుతున్న రాంప్రసాద్ అదనపు జిల్లా న్యాయమూర్తిగా ఎంపిక కావడం చాలా సంతోషం అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్ మాట్లాడుతూ నర్సంపేట బార్‌లో మెంబర్‌గా కొనసాగిన రాంప్రసాద్ అదనపు జిల్లా న్యాయమూర్తిగా ఎన్నిక కావడం నర్సంపేట ప్రాంతానికి చాలా గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు అంబటి శ్రీనివాస్, షేక్, రహిమూద్దిన్, కొడిదెల సంజయ్‌కుమార్, దొంతి సాంబయ్య, పుట్టపాక రవి, మోటూరి రవి, సిలువేరు కిరణ్‌కుమార్, చాగంటి సూరయ్య, అంబటి రాజ్‌కుమార్, కొంగరి రాజు, బండి శివ, పొనుగంటి అజయ్, రఫి, పోలీసులు కోర్టు సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## ప్రతి విద్యార్థి మూడనమ్మకాలను వీడి సైన్స్‌పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి

నల్లబెల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి మూడనమ్మకాలను వీడి సైన్స్ పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని మేడపల్లి జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆలూరి రామచంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేడపల్లి ప్రభుత్వ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక మండల బాధ్యులు ఎండి.రాయబోస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ ప్రావీణ్యతను పెంచడానికి, ఆసక్తి కలిగించడానికి చిన్న నాటి నుండి విద్యార్థుల్లో సృజనాత్మకతను, శక్తిని వెలికి తీయడానికి సైన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. సైన్స్ అధ్యాయనాన్ని ప్రోత్సహించడానికి బావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగడానికి చెట్లకు, సైన్స్ సంబరాలను ప్రతి సంవత్సరం జన విజ్ఞాన వేదిక నిర్వహించడం అభినందనీయమన్నారు. గత 32 సంవత్సరాలుగా ఈ మహత్తర కార్యక్రమం కొనసాగుతుందని ప్రభుత్వ సమగ్ర శిక్షణ విభాగం వారి సహకారంతో సైన్స్ సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాల స్థాయిలో ఈ నెల 18న మండల స్థాయిలో ఈ నెల 22న జిల్లా స్థాయిలో ఈ నెల 27న నిర్వహించి డిసెంబర్ 9, 10, 11వ తేదిల్లో రాష్ట్ర స్థాయిలో చెకుముఖి సంబరాలు నిర్వహించబడుతాయని విద్యార్థులు ఈ కార్యక్రమాలకు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజయ్య, ఈశ్వర్, గోవర్ధన్, రాజిరెడ్డి, బిక్షపతి, కిరణ్, కిషన్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులు

**కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి**

**విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి**

**తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి**

**వెంకటాపూర్ ఎస్సై ఎస్.కె తాజోద్దిన్**

*వెంకటాపూర్, నవంబర్ 17, ప్రభాతవార్త :*

విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవంతో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు వెంకటాపూర్ ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయ బృందం గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శింపజేశారు. అందులో భాగంగానే వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను చూపించి విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కల్పించేందుకు ఈ చేపట్టారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసు అధికారులు, సిబ్బంది, డయల్ 100, సిసి కెమెరాలు, బ్లూ కోర్టు, ఉమెన్ ఎంపవర్‌మెంట్, ఆయుధాలు, శాంతి భద్రతల పరిరక్షణ గురించి విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్.కె తాజోద్దిన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలాగాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని, వారి కలలను సాకారం చేయడంతో పాటు మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన పేర్కొన్నారు. కాగా బ్లూ కోర్టు, డయల్ 100 పై కానిస్టేబుల్‌లు మార్టిన, క్రాంతి, సంతోష్‌లు, ఉమెన్ ఎంపవర్‌మెంట్, ఆయుధాల అవహనపై జి.చైతన్య, ఎస్.శ్రీలేఖ, రైటర్లు మమత, స్వప్న, సంధ్య విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కృష్ణయ్య, హెడ్ కానిస్టేబుల్ సదానందం, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జనగాం బాబురావు, హైస్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ చీకుర్తి రమేష్, రికార్డు అసిస్టెంట్ సత్యం, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ పెండ్యాల సలేంద్రం, ఉపాధ్యాయులు ఓదెల వేణుగోపాల్, నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, ఐఈఆర్పీ గంగాధర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# గొంతెండుతున్న పట్టించుకోరా ..?

**-అధ్వానంగా చేసిన పనులు**

**-నిర్లక్ష్యం నీడల్లో భగీరథ పనులు**

**-పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న అధికారులు**

**-మండల పరిధిలో ఇదే దుస్థితి నెలకొందా ..?**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

తాడ్వాయి మండల కేంద్రంలో త్రాగునీటి సమస్య నెలకొని ఉండగా పట్టించుకోరా అని తాడ్వాయి, ఇంద్రానగరం, నర్సింగాపురం, ఎస్టీ కాలనీ ప్రాంతాల ప్రజలు భగీరథ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి మిషన్‌భగీరథ పథకం ద్వారా పనులు చేపట్టింది. రూ.10లక్షలతో ట్యాంకు నిర్మించారు. లక్షలాది రూపాయలతో పైపులైన్ నిర్మాణాలు చేపట్టారు. నల్లాలను ఏర్పాటు చేసినప్పటికి 5 నెలల కాలంగా మిషన్‌భగీరథ నీళ్ళు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ట్యాంకు నుండి నీటి సరఫరా చేసే పైపులైన్ ఊడిపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయిందని దీంతో గొంతెండుతున్నా ఎవ్వరూ పట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు. అధికారుల దృష్టికి పలుమార్లుగా తీసుకువెళ్లినప్పటికి పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారని దుయ్యబట్టారు. దాహంతో అలమటిస్తున్నామని తమ సమస్యను ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని ట్యాంకు నుండి మిషన్‌భగీరథ నీటిని సరఫరా చేసేందుకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. మండల కేంద్రమైన తాడ్వాయిలోనే భగీరథ నీళ్ళు రాక ఇబ్బందులు పడుతుండగా మండలం పరిధి గ్రామాలలో కూడా త్రాగునీటి సమస్య ఇలాగే





# రాష్ట్ర స్థాయి మెగా చాంఫియన్ షిఫ్ సాధించిన గురుకుల విద్యార్థులు

*ఏటూరు నాగారం, నవంబర్ 17 ,ప్రభాతవార్త:*

తెలంగాణ గురుకుల బాలుర రాష్ట్ర స్థాయి పోటీలలో ఏటూర్‌నాగారానికి చెందిన టిటిడబ్ల్యూయుఆర్ జూనియర్ కళాశాల బాయ్స్ స్పోర్ట్స్ కళాశాల మరియు పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మెగా చాంఫియన్ షిఫ్ సాధించినట్లు ప్రిన్సిపల్ వెంకటేశ్వర రాజు గురువారం తెలిపారు. నవంబర్ ఈనెల 12 నుంచి 15వ వరకు రాష్ట్ర స్థాయి పోటీలు అదిలాబాద్ జిల్లా ఊట్నూరు లాల్ టెకిడికళాశాలలో నిర్వహించిన క్రీడలలో స్పోర్ట్స్ పాఠశాల విద్యార్థులు అత్యధిక మెడల్స్, షీల్డ్స్ సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. లాంగ్ జంప్‌లో కె. శ్రీను మొదటి స్థానం డిస్కత్రోలో పి. సాయి మొదటి స్థానం, షార్ట్‌పుట్‌లో ఎస్ మహేష్ రెండవ స్థానం, చెస్‌లో చంద్రకాంత్ మొదటి స్థానం, ఆర్చరీలో వెంకటేశ్వర్లు రెండవ స్థానం, బాక్సింగ్ లో నందు, చరణ్, గౌతమ్, జస్వంత్, శ్రీధర్‌లు రెండవ స్థానాలు కైవశం చేసుకున్నారు. అలాగే అండర్ 14 మరియు 19 విభాగంలో ఖో .. ఖో మొదటి స్థానం, వాలీబాల్‌లో రెండవ స్థానం రెజ్‌డింగ్‌లో పి. ప్రశాంత్ మొదటి స్థానం, హైజంప్‌లో బి. మోహన్ రెండవ స్థానం, డిస్కత్రోలో నవీన్ రెండవ స్థానం సాధించినట్లు తెలిపారు. విజేతలను , సిబ్బందిని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వెంకటేశ్వరరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పీడిఎం రమణ, పాఠశాల పీడి శ్రీను, వేణుగోపాల్, రవీంరధర్ లు పాల్గొన్నారు.



# తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*వెంకటాపురం(నూగూరు),నవంబర్17,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని స్ధానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యాశాఖ సమావేశం గురువారంనాడు ఏర్పాటు చేశారు ఈకార్యక్రమానికి నోడల్ అధికారి బోల్లె శ్రీనివాస్ హాజరైయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్దుల్లో భోధన అబ్యాసన ఫలితాలు రాబట్టడానికి ప్రవేశపెట్టిన తోలిమెట్టు కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని విద్యార్దులను అందులో నైపుణ్యం పెంపోందించేలా కృషి చేయాలని విద్యార్దులను అకట్టుకునే విధంగా భోధన ఉండాలని దానికి ప్రణాళికబద్దంగా పనిచేయాలని అలాగే తరగతి గదులు అకర్షణీయంగా ఉండడానికి టిఎల్ఎమ్ తయారుచేయించాలని సూచించారు ఈకార్యక్ర మంలో ఉపాధ్యాయురాలు కె సూజాత,సీఆర్‌పీ నరిసింహారావు తదితరలు పాల్గోన్నారు.



# ములుగు వార్త

# బాబా అలయంలో ప్రత్యేకపూజలు

*వెంకటాపురం(నూగూరు),నవంబర్17,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని స్దానిక సాయిబాబా అలయంలో కార్తీకమాసం



కావడంతో గురువారం నాడు ప్రత్యేకపూజలు నిర్వహించారు ఈకార్యక్రమానికి హైకోర్టు,సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాస రెడ్డి,రాజేశ్వరి దంపతులు హాజరైయ్యారు స్వామీవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేకపూజలతోపాటు కాగడాహారతి పూజ నిర్వహించారు.అనంతరం అలయ అభివృద్దికి తన సహాయసహాకారాలు అందిస్తాం అని ఆదంపతులు పేర్కోనారు.

# గ్రంథాలయ సిబ్బందిని నియమించాలి

*ఏటూరు నాగారం, నవంబర్ 17 ,ప్రభాతవార్త:*

ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని గ్రంథాలయానికి సిబ్బందిని



నియమించి అభివృద్ది కి కృషి చే యాలని సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి గురువారం ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్‌కు వినతిపత్రం అ ందజేశారు. ఈ సందర్భంగా రాంమ్మూర్తి మాట్లాడుతూ గ్రంథాలయాన్ని అభివృద్ధి పరిచి నూతన పాఠ్యపుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమయాన్ని పాటించి బిల్లింగ్ చేయాలి

*గార్ల, నవంబర్17 ప్రభాతవార్త:*

మండలంలోని విద్యుత్ సర్వీసులను సమయాన్ని పాటించి బిల్లింగ్ చేయాలని మానవహక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా కార్యదర్శి ఏసుమల్ల రాజశేఖర్ సంబందిత సీనియర్ ఇంజనీర్ అధికారికి వినతి పత్రం అందించి కోరారు. విద్యుత్ సర్వీస్‌లకు చాలవరకు నెలరోజులు దాటి విద్యుత్ బిల్లులు తీయడంతో అధికమొత్తంలో బిల్లు రావడంతో పేద,మద్యతరగతి విద్యుత్ వినియోగదారులకు భారంగా మారిందన్నారు. సంబందిత అధికారులు విద్యుత్ వినియోగదారుల ఇబ్బందులను గుర్తించి నెలలోపు బిల్లింగ్ చేయ డానికి చర్యలు తీసుకొని ఆధిక విద్యుత్ బిల్లుల నుండి కాపాడాలని కోరారు.



# అందకారంలో గిరిజన తండాలు



**చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త**

విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో గిరిజన తండాలు అందకారంలో మగ్గుతున్న సంఘటన మండలంలో నెలకొంది. గ్రామీణ మారుమూల తండాలు, పల్లెల్లో సైతం నిరంతరంగా విద్యుత్ దీపాలు వెలుగుతుంటే తాము మాత్రం చీకటిలోనే మగ్గుతున్నామని మండలంలోని శంకరం తండా, వాయిల్‌తండా, గిరిజనులు పేర్కొంటున్నారు. కాగా విద్యుత్ తనిఖీల్లో భాగంగా సంబందిత అధికారులు లింగగిరి సబ్‌స్టేషన్ పరిధిలో గత నాలుగు రోజుల క్రితం తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగానే శంకరం తండాకు వెళ్లిన స్థానిక అధికారులను గిరిజనులు అడ్డుకొని దుర్భాషలాడగా దీనిపై విద్యుత్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో తమ పట్ల అసభ్యంగా ప్రవర్తించారంటూ విద్యుత్ అధికారులు వాయిల్‌తండా, శంకరంతండాకు సరఫరా నిలిపివేశారు. దీంతో శంకరంతండా గ్రామంతో పాటు వాయిల్‌తండాలో చికట్లు అలుముకున్నాయి.

**గిరిజనుల ఆందోళన....**

కాగా స్థానిక వాయిల్‌తండాలో గిరిజనులు గురువారం ఉదయం కొద్ది సేపు ఆందోళన చేపట్టారు. విద్యుత్ సరఫరాలో అధికారుల తీరును నిరసిస్తూ వారు ఆందోళన కొనసాగించారు. నిరుపేద గిరిజనులకు ఉచిత కరెంటు అని ప్రభుత్వం చెబుతుంటే అధికారులు మాత్రం మీటర్లు పెట్టుకోవాలని బిల్లులు చెల్లించాలని చెప్పడం సరికాదన్నారు. శంకరం తండాలో గొడవ జరిగితే వాయిల్ తండా వాసులను ఇబ్బంది పెట్టడం అన్యాయమన్నారు. ఒకరిద్దరితో జరిగిన గొడవలో అందిరిని కలపడం మంచిది కాదన్నారు. రాత్రంతా చికట్లో మగ్గుతూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నామన్నారు. రాత్రికి పూట బయటకు వెళ్లాలంటే భయబ్రాంతులకు గురవుతున్నామంటున్నారు. ముఖ్యంగా చిన్నారులు దోమలతో వ్యాదుల భారిన పడుతున్నారన్నారు. అంతేగాక విద్యార్థుల చదువులకు సైతం, వ్యవసాయ బావుల వద్ద రైతులు ఇబ్బందులు పడుతున్నామన్నారు. దీనిపై సంబందిత ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ సరఫరా కొనసాగించాలని లేనిపక్షంలో ధర్నా, రాస్తారోకో కొనసాగిస్తామన్నారు. ఆందోళన చేసిన వారిలో బోడ కిషన్, బానోతు బల్లు, హలావత్ రాములు, జరుపుల పూర్య, బానోతు బిక్షం, హలావత్ రవి, బోడ నరేష్, బోడ భద్రు తదితరులు ఉన్నారు.

# బొల్లెపెల్లిలో ప్రారంభమైన పోడు సర్వే

## పరిశలించిన తహశీల్దార్, ఎంపిడిఓ

**గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో ఎట్టకేలకు గురువారం నుండి పోడుభూముల సర్వే ప్రారంభమైంది. మండలంలో పోడు సర్వే ప్రారంభించిన తొలి రోజుల్లోనే ఈ గ్రామంలో కూడా చేపట్టాల్సిన సర్వే వ్యవహారం వివాదాస్పదమైంది. సర్వేకు ముందే అటవీశాఖకు చెందిన ప్లాంటేషన్‌లోని కొన్ని చెట్లను నరికివేసిన సంఘటనపై అటవీశాఖ అధికారులు సీరియస్ కాగా ఈ సంఘటనతో సర్వేకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఓ దశలో జిల్లా వ్యాప్తంగా పోడు సర్వేను నిలిపివేస్తామని కూడా జూనియర్ అటవీ అధికారుల సంఘ నాయకులు ప్రకటించిన పరిస్థితి ఏర ్పడింది. గత నెల 12, 13 తేదీల్లో పోడు సర్వేపై అటవీ అధికారులకు, పోడు రైతులకు మధ్య గొడవ తలెత్తింది. ప్లాంటేషన్ నరకడం నేరం కాబట్టి తాము సర్వే చేయమని అటవీ అధికారులు, నరికివేతకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప సర్వేను ఎలా ఆపుతారంటూ రైతులు పరస్పర వాగ్వివాదాలకు పాల్పడ్డారు. ఒకరోజు సర్వే జరగాల్సిన భూముల్లో అటవీ అధికారులు, సిబ్బంది పెద్దెత్తున మోహరించిన నేపథ్యంలో రైతులు కూడా అందుకు ధీటుగా నిరసన చేపట్టారు. ఈమేరకు అక్కడికి చేరుకున్న ఎఫ్‌డిఓ, ఆర్డీఓ, సిఐలు రైతులతో మాట్లాడి శాంతింజేసారు. అదేరోజు అటవీ అధికారుల ఫిర్యాదు మేరకు ప్లాంటేషన్‌లో చెట్ల నరికివేతకు భాధ్యులుగా గుర్తించిన ఐదుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. దీంతో ఊరట చెందిన అటవీ అధికారులు కూడా గ్రామంలో సర్వేకు సిద్దమేనని స్పష్టం చేసారు. కాని ఆ తర్వాత సర్వే ప్రక్రియ చేపట్టకపోవడంతో మధ్యలో ఒకసారి రైతులు మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ధృష్టికి కూడా తీసుకువెళ్లారు. దీనిపై ఎమ్మెలే ్య అధికారులతో మాట్లాడి సర్వే చేయాలని కోరడంతో గురువారం నుండి బొల్లెపెల్లి గ్రామంలో సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలో పోడు సర్వే ప్రశాంతంగా కొనసాగేందుకు రైతులు, గ్రామస్తులు సహకరించాలని కోరినట్లు తెలిపారు. గ్రామ ఎఫ్ఆర్‌సి ప్రతినిధులు పూర్తి స్థాయిలో ఉన్నప్పుడే సర్వే చేపట్టడం జరుగుతుందని, అందులో ఏ ఒక్కరు లేకున్నా సర్వే ఆపివేయాలని, ప్రతి క్లెయిమ్‌ను పరిశీలించాలని సిబ్బందికి ఆదేశించినట్లు తెలిపారు. రైతుల నుండి వాటర్ బాటిళ్లు కూడా ఆశించకుండా సిబ్బంది సర్వే జరపాలని చెప్పినట్లు తహసిల్దార్ తెలిపారు. మొత్తానికి గ్రామం నుండి హక్కు పత్రాల కోసం 252 క్లెయిమ్‌లను ప్రభుత్వానికి సమరి ్పంచగా గురువారం 50 ధరఖాస్తులను పరిశీలించి సర్వే జరిపినట్లు తెలిసింది. సర్వేను పరిశీలించిన వారిలో తహసిల్దార్‌తో పాటు ఎంపిడిఓ విజయలక్ష్మి కూడా ఉన్నారు.



# ఇండ్ల పట్టాల కోసం ధర్నా

## ఆందోళనకు దిగిన లవ్వాల గిరిజనులు

**వంద ఏండ్ల కాలంగా ఇండ్లకు భద్రత లేదని ఆవేదన**

**తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన గిరిజనులు**

**పట్టాలు వచ్చేదాకా పోరాడాలని రెడ్‌క్రాస్ సంస్థ మద్దతు**

**పక్షపాతం చూపుతున్న ఫారెస్టు అధికారులు**

**తాడ్వాయి, ప్రభాతవార్త:**

అడవి ప్రాంతంలో నివసిస్తున్నా తమ ఇండ్లకు పట్టాలు లేవని ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం లవ్వాల గ్రామస్తులు ఆందోళనకు దిగారు. తాడ్వాయి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో గల లవ్వాల గిరిజనులు మండల కేంద్రానికి వచ్చి ధర్నా నిర్వహించారు. గ్రామస్తులంతా కలిసి ధర్నా కార్యక్రమంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ .. 100 సంవత్సరాల కాలంగా తాము నిర్మించుకున్న ఇండ్లకు పట్టాలు లేవని ఆరోపించారు. తాడ్వాయి - పసరాకు మధ్యలో గల హైవే ప్రధాన రోడ్డుకు సమీపంలోని లవ్వాల గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని అన్నారు. ఐటిడిఏ కార్యాలయం ఉన్నప్పటికి లవ్వాల గ్రామంలో నెలకొన్న సమస్యలను ఇప్పటికి పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. తాము స్వయంగా కష్టపడి ఇండ్లు నిర్మించుకున్నప్పటికి వాటికి దిక్కులేకుండా పోయిందని అన్నారు. లవ్వాలపై ఐటిడిఏ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని, ఏనాడు కూడా ఐటిడిఏ పీవో గ్రామాన్ని సందర్శించిన దాఖలాలు లేవన్నారు. గ్రామస్తులంతా సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి తమ ఇండ్లకు పట్టాలు వచ్చే విధంగా చేయాలని అదికారులను కోరారు. ఈ విషయాన్ని తప్పకుండా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని అధికారులు చెప్పారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు లవ్వల గ్రామస్తులతో మాట్లాడి సమస్య పరిష్కరించేంతవరకు పోరాడాలని, తమ వంతు మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్దామని, గ్రామస్తులంతా తమతో కలిసి రావాలని కోరారు. ఇదిలా ఉండగా దశాబ్దాల కాలంగా రోడ్డుకు సమీపంలో ఇండ్లు నిర్మించుకుని ఇబ్బందులు పడుతుండగా తమ సమస్యలను పరిష్కరించకుండా పొరుగు రాష్ట్రాల నుండి వచ్చిన గొత్తికోయ గిరిజనులకు ఫారెస్టు అధికారులు లవ్వల గ్రామం వెళ్ళే రోడ్డు పక్కనే ఇళ్ళు నిర్మించారని స్థానికంగా ఉన్న తమను పట్టించుకోవడం లేదని అన్నారు. తమ సమస్యల పట్ల ఫారెస్టు అధికారులు కూడా పక్షపాతం చూపుతున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తమ ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రోడ్డు సదుపాయం కల్పించాలని కోరారు.





# మానుకోట పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో రోడ్లపై చెత్తా, చెదారం లేకుండా పలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని ముఖ్యమంత్రి కేసీఆర్ రాకను పురస్కరించుకొని ముందస్తు ఏర్పాట్లలో భాగంగా గురువారం కలెక్టర్, ఐడిఓసి, ఫ్లైఓవర్ బ్రిడ్జి, బంధం చెరువు, మూడుకోట్ల సెంటర్ ప్రాంతాలను మున్సిపల్ చైర్మన్ రాంమోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్లు శుభ్రంగా కనిపించేలా ప్లాంటేషన్ అందంగా ఏర్పాటుచేయాలని, రోడ్లకు ఇరువైపులా ఉన్న మట్టిని లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తనేశ్వర్, రాజేందర్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, డీఈ ఉపేందర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉపన్యాసం ఇవ్వడం ప్రతి వ్యక్తికి ఒక కళ

## జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్



**మహబూబాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త:**

సమాజంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక రకమైన కళ ఉంటుందని, దానిలో కొంతమందికి ఉపన్యాసాలు ఇచ్చే కళ ఒకటని జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంధాలయ 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా పాఠశాల స్థాయి విద్యార్థినీ విద్యార్థులకు పుస్తక పఠనం యొక్క ప్రయోజనాలు, కళాశాల స్థాయి విద్యార్థినీ విద్యార్థులకు జాతీయ సమైక్యత యువత కర్తవ్యం అనే అంశంపై పోటీలు నిర్వహించారు. అనంతరం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భావజాలాన్ని ప్రజలకు వ్యక్తపరిచే సాధారణ ఉపన్యాసమని, ఉపన్యాసం ఇవ్వడమనేది ఒక కళ అన్నారు. ఈ కార్యక్రమంలో గురునాధరావు, పాలకమండలి సభ్యులు, నిమ్మల శ్రీనివాస్, పెద్ది సైదులు, లైబ్రేరియన్ జి. విజయేందర్, సిహెచ్. రవి, రుద్రారపు వీరేందర్, విజయ్, భూలక్ష్మి, జంపాల నారాయణ, పెద్ది రాజు, చంద్రమౌళి, శ్రీలత, స్వరూప రాణి, అశోక్, రవి, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

**నల్లబెల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త**

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను ఎంపిక చేసినట్లు స్కూల్ కాంప్లెక్స్ నోడల్ అధికారి ప్రధానోపాధ్యాయుడు ఏ.రామస్వామి పేర్కొన్నారు. మండల స్థాయి కళా ఉత్సవం 2022 కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రం ప్రాంగణంలో విద్యార్థుల ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన 9 నుండి 12వ తరగతి విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని ఇందులో విజేతలైన విద్యార్థుల జాబితాను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు పురం బద్రీనాద్, సంధ్యారాణి, ఆనందంతో పాటు ఎంఆర్‌సి సిబ్బంది వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఫలించిన వరంగల్ ఎమ్మెల్యే కృషి

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్‌లోని బస్టాండ్ ఎన్నో ఏళ్లుగా సరైన సదుపాయాలు ఆధునికతకు నోచుకోకుండా నగరం నడిబొడ్డున ఉన్నప్పటికీ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నిర్మాణం చేపట్టలేని దుస్థితిలో ఉండిపోయింది. పలుమార్లు ప్రజలు మొరపెట్టుకున్న ఏ ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం గమనార్హం. నగర ప్రజల అభీష్టం మేరకు వరంగల్ బస్టాండ్‌లో ప్రజల ప్రయాణికుల సౌకర్యార్థం ఆధునిక హంగులతో నిర్మించాలన్న దృఢ సంకల్పంతో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కృషితో భాగంగా పలుమార్లు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లతో చర్చించి సఫలీకృతుడయ్యాడు. ప్రజలు కలగన్నట్లుగానే వరంగల్ బస్టాండ్ రూ. 75 కోట్లతో అన్ని హంగులతో అద్భుతంగా బస్టాండ్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 2.32 ఎకరాల్లో 5అంతస్తుల బస్టాండ్ భవన నిర్మాణం, 32 ప్లాట్‌ఫామ్‌ల ఏర్పాటుచేయడాన్ని వరంగల్ దీ కాకతీయ పట్టణాభివృద్ధి డెవలప్‌మెంట్ అథారిటీ కుడాకు అప్పగించడం జరిగింది.




ఇందులో 1.10 ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌లతో వరంగల్‌లో ప్రతిపాదిత బస్టాండ్ డిజైన్‌ను కూడా వారు సిద్ధం చేసింది. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులు వేగంగా చేపట్టడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఏదేమైనప్పటికీ వరంగల్ నగర ప్రజల ఆకాంక్ష ఇంత త్వరగా నెరవేరుతున్నందుకు గాను జిల్లా ప్రజలు ఎమ్మెల్యే నరేందర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## వరంగల్ వార్త

# కలెక్టర్‌ను కలసిన డిపో మేనేజర్



భూపాలపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రాను గురువారం భూపాలపల్లి డిపో మేనేజర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రతిమరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. ఆమె వెంట అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న, సిఆర్‌సి చంద్రమౌళి పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ



చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

చెన్నారావుపేట గ్రామ శివారు నెంబర్ వన్ కాలనిలో బాధిత కుటుంబానికి టిఆర్ఎస్ నాయకులు బియ్యం పంపిణీ చేశారు. కాలనికి చెందిన పసునూరి శంకర్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు స్థానిక ఎంఆర్‌పిఎస్ టిఎస్ గ్రామ కమిటి అధ్యక్షులు పైస సారంగం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమవంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పసునూరి యాకుబ్, నియోజకవర్గ అధ్యక్షుడు నర్మెట్ట యాదగిరి, మండల అధ్యక్షుడు ఆకులపల్లి ఉప్పలయ్య, యూత్ అధ్యక్షుడు జంగిలి కిరణ్, సొసైటి డైరెక్టర్ జంగిలి రాజు, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మెట్ట సాంబయ్య, సుకరి సాంబయ్య, మంద జనార్దన్, పంచిర్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ సేవలను కొనియాడిన గవర్నర్

### భూపాలపల్లి జిల్లాకు అంబులెన్స్ కేటాయింపు



భూపాలపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి చేపడుతున్న సామాజిక, సేవ కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్ అభినందించారు. మూడు సంవత్సరాల క్రితం జిల్లాలో ఏర్పాటు చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి పలు స్వచ్ఛంద, సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టింది. జిల్లాలో గత మూడు సంవత్సరాల కాలంలో 25 సార్లు రక్తదాన శిభిరంలను ఏర్పాటు చేసి 3 వేల యూనిట్ల రక్తంను సేకరించి వరంగల్ బ్లడ్ బ్యాంకుకు అందజేసింది. భారీ వర్షాల కారణంగా పలు గ్రామాలు అస్తవ్యస్తం కాగా గుత్తికోయల కుటుంబాలకు 1000 టార్పాలిన్ కవర్స్, వంట పాత్రలు, శానిటరి కిట్స్‌ను పంపిణీ చేయటం జరిగింది. అంతే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలను ఎంతో సమర్థవంతంగా చేపట్టినందున గవర్నర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి బృందంను బుధవారం హైదరాబాద్ రాజ్‌భవన్‌లో అభినందనలు తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. అనంతరం జిల్లాకు రూ. 22 లక్షల విలువైన అంబులెన్స్‌ను మంజూరు చేసి జండా ఊపి ప్రారంభించారు. గవర్నర్‌ను కలసిన వారిలో సొసైటి చైర్మన్ డాక్టర్ కే శ్రీనివాస్, వైస్ చైర్మన్ డాక్టర్ కేఎస్ కిరణ్, ఈసి మెంబర్‌లు డాక్టర్ టి ప్రధాన్, డాక్టర్ ప్రవీన్‌లు ఉన్నారు.

# బాలసాయిట్రస్టు భూములపై గద్దర్ సహాచట్టం కింద దరఖాస్తు

రఘునాథపల్లి, నవంబరు17 ప్రభాతవార్త :

రఘునాథపల్లి ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ గురువారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న ఆయన మండలంలోని మండెలగూడెం గ్రామశివారు ఖిలాషాపురం రెవెన్యూ పరిధిలోని బాలసాయి ట్రస్టు భూములపై వివరాలు కావాలని డిప్యూటీ తహసీల్దార్‌కు సహచట్టం కింద దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం తెలుస్తుంది.

# ఘనంగా కెప్టెన్ జన్మదిన వేడుకలు

### జై జవాన్ జై కిసాన్‌కు సరైనోడు కెప్టెన్ : జడ్పీ చైర్మన్ సుధీర్

భీమదేవరపల్లి, ప్రభాతవార్త

ముల్కనూర్ తెలంగాణ స్థూపం వద్ద కెప్టెన్ లక్ష్మీకాంతారావు జన్మదిన వేడుకలు ఘనంగా టీఆర్ఎస్ కార్యకర్తలు నిర్వహించారు. గురువారం మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుమార్పాటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కెప్టెన్ జన్మదిన వేడుకలకు జడ్పీ చైర్మన్ సుధీర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్‌చేసి అనంతరం మాట్లాడుతూ జై జవాన్ జై కిసాన్ అనే పదానికి కెప్టెన్ లక్ష్మీకాంతారావు సరైనోడన్నారు. భారతదేశం సైన్యంలో దేశ రక్షణకు జవాన్‌గా చేరి కెప్టెన్‌గా ఎదిగి తన స్వగ్రామంలో వ్యవసాయం చేసి తెలంగాణ ఉద్యమ సమయంలో తన నియోజకవర్గస్థానాన్ని వదిలి తెలంగాణ రాష్ట్రం సాధించేంతవరకు ఉద్యమ పోరాటంలో కొనసాగాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వంగ రవి, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ వైస్ ఎంపీపీ ఎజ్రా జిల్లా కో ఆప్షన్ సభ్యులు షరీఫుద్దీన్ మాజీ కో ఆప్షన్ సభ్యులు నవాబ్ పాషా ముల్కనూర్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శనిగరం సదానందం ముల్కనూర్ సర్పంచ్ మాడుగుల కొమురయ్య మల్లారం సర్పంచ్ గుడెల్లి రాజిరెడ్డి మాణిక్యాపూర్ సర్పంచ్ వేల్పుల రవి కొత్తకొండ దేవస్థానం డైరెక్టర్ ఎల్లూరి ప్రభాకర్ ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్ రంగయ్యపల్లి ఎంపీటీసీ రఘుపతి టీఆర్ఎస్ పార్టీ నాయకులు మాడుగుల అశోక్ టీఆర్ఎస్ యువత ప్రధాన కార్యదర్శి గుడికందుల రాజు గుడికందుల పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లపై వరి కల్లాలు చేస్తే కేసు నమోదు

### ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్



భీమదేవరపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

రోడ్లపై వరి కల్లాల వల్ల ప్రమాదాల దృష్ట్యా కేసు నమోదు చేస్తున్నామని ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ తెలిపారు. మండల పరిధిలోని కొత్తకొండ గట్ల నర్సింగాపూర్ భీమదేవరపల్లి కొప్పూర్ వివిధ గ్రామాలలో రైతులు రోడ్లపై కల్లాలు ద్వారా వరి ధాన్యాన్ని ఆరబోయడం వల్ల రాత్రి సమయంలో వాహనదారులు ప్రమాదాలకు గురై తీవ్ర గాయాలబారిన పడి మృత్యువాత పడి వాహనదారి కుటుంబాలకు తీవ్ర నష్టం కలుగుతున్నందున రోడ్లపై ఆరబోసే రైతులు వెంటనే తొలగించాలని లేకుంటే కేసులు నమోదు చేస్తామని ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ హెచ్చరించారు.

# గుడి మైదానంపై అసత్య ప్రచారాలు మానుకోండి



పోచమ్మమైదాన్, నవంబర్ 17, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని గోపాలస్వామి గుడి మైదానం 99 సంవత్సరాలు లీజుకు ఇచ్చినట్లుగా పలు ప్రసార మాధ్యమాల్లో వస్తున్న వార్తలను మీడియా సమక్షంలో ఖండిస్తున్నామని గోపాలస్వామి ఆలయ చైర్మన్ తోట నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ భూములపై ఇలాంటి అసత్య ప్రచారాలు, వివాదస్పద వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సహకార వారోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జాతీయ వారోత్సవాల వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని సొసైటి చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి, ఆధ్వర్యంలో సహకార జెండాను ఆవిష్కరించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ సహకార సంఘాల భలోపేతానికి ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే రుణాలు, ఎరువులను రైతులు వినియోగించుకోవాలన్నారు. దీంతో పాటే సంఘం అభివృద్ధికి సభ్యులు తమవంతు తోడ్పాటును అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల కన్వీన్ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, సొసైటి వైస్ చైర్మన్ చింతకింది వంశీ, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి, చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, మండల కోఆప్షన్ ఎంఎగఫర్, మాజీ జడ్పీటిసి జున్నుతుల రాంరెడ్డి, సొసైటి సీఈవో చిట్టె రవి, డైరెక్టర్లు, రాంబాబు, రాజు, గోపి, బషీర్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

## ముదిరాజుల సమస్యలు పరిష్కరించాలి

*జఫర్‌గడ్, నవంబరు17 ప్రభాతవార్త :*
ముదిరాజ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీలగట్టయ్య కోరారు. గురువారం



మండలకేంనరదంలో నవంబరు 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించాలని కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ఉద్యోగం వల్ల అనేక తరాలుగా జరుగుతున్న అన్యాయల నివారణకోసం బీసీడీ నుంచి ఏ లోకి మార్చాలని అదేవిధంగా అన్ని జిల్లాల్లో ఫిషరీ సొసైటీలను ఎన్నికల పూర్తిచేసి రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ ఎన్నిక జరిపించాలని కోరారు. అంతేగాకుండా సంరక్షణ ఏర్పాటు చేయాలని ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటుకోసం వేయికోట్లు కేటాయించాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా గ్రహించి ముదిరాజ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి, అన్నబోయిన బిక్షపతి, సారంగం, సోమనర్సయ్య, సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై,బెల్టుల కొరకు మాజీ సర్పంచ్ ఆర్థికసాయం

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు17 ప్రభాతవార్త :*
స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని బాలికల ఉననత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు టై, బెల్టులు అందించే విషయంలో వాటి తయారీ కొరకు స్టేషన్‌ఘన్‌పూర్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ అందించిన రూ.10వేలను ఆయన కుమారుడు ఇల్లందుల నరేష్ చేతులమీదుగా గురువారం అందచేశారు. ఈసందర్భంగా నరేష్, ప్రతాప్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులకు



ఆర్థికసాయం చేయాలనే తలంపుతోనేఈ ఆర్థికసాయం చేయడం తమకు ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజమోయినుద్దీన్, ఎస్ఎంసీ చైర్మన్ బోసు, సాంబశివరాజు, షారోన్, సంధ్యారాణి, సత్యప్రకాష్; శ్రీకాంత్, రవికుమార్, నరేష్, పిఈటీ సురేష్ పాల్గొన్నారు.

## పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

*పాలకుర్తి, నవంబరు17 ప్రభాతవార్త :*
మండలంలోని పెద్దతండా(కె) శివారు సీత్యాతండాకుచెందిన బానోతు మురళి(30) పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మురళి భార్య గత నాలుగురోజుల క్రితం మరణించడంతో మనస్థాపానికి గురై మనోవేదనతో జీవితంపై విరక్తిచెంది మండలకేంద్రంలో మురళి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. నాలుగురోజుల వనయవధిలోని భార్యభర్తలు మృతిచెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# ఘన్‌పూర్‌కు ఫైర్‌స్టేషన్ మంజూరుపట్ల కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు17 ప్రభాతవార్త :*
స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య చొరవతో ఫైర్‌స్టేషన్ మంజూరు అయిన సందర్భంగా తహసీల్దార్ ఆఫీస్‌కు వెళ్లే దారిలోగల గాంధీ విగ్రహం వద్ద మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంబరాలలో స్థానిక ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని బాణాసంచా పేల్చారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనలో భాగంగా కొత్త జిల్లాలు ఏర్పడిన సందర్భంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి పరిపాలన సౌలభ్యంకోసం ప్రజల సౌకర్యార్థం చిల్పూర్, వేలేరు కొత్త మండలాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేగాకుండా ఇటీవల కాలంలో 15జిల్లాలకు మహాత్మాజ్యోతిరావుపూలే డిగ్రీ కళాశాలలు మంజూరైతే జనగామ జిల్లాలో మహాత్మా జ్యోతిరావుపూలే బాలికల డిగ్రీ కళాశాలను స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ కొత్త ఫైర్‌స్టేషన్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్‌ను కలిసి నియోజకవర్గ కేంద్రానికి వందపడకల ఆస్పత్రి, పోస్టమార్చురీ సెంటర్ మంజూరు, చిల్పూర్ గుట్ట దేవస్థాన అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇప్పించేందుకు సీఎంను కోరడం జరిగిందన్నారు. వీటి ఏర్పాటుకు సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించారని అవి త్వరలోనే మంజూరు అవుతాయని, ఆయన మాటమీద ప్రగాఢ విశ్వాసం, నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.



## ఉపాధిహామీ కూలీల సంఖ్యను పెంచాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు17 ప్రభాతవార్త :*
ఘన్‌పూర్ మండలం తానేదార్‌పల్లి గ్రామంలో సర్పంచ్ గాదె చంద్రయ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గురువారం జరిగిన ఈసభలో ఉపాధిహామీ పనులు చేసిన కూలీల డబ్బులు రావడం లేదని కూలీలు తెలుపగా స్పందించిన జిల్లా అంబుడ్మెన్స్ అధికారి గాదెపాక రాజు, ఏపీవో ప్రేమయ్య మాట్లాడుతూ ఉపాధిడబ్బులు రానివారు అదేవిధంగా మరుగుదొడ్ల డబ్బులు రాని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలన్నారరు. ఉపాధిహామీ పనులలో పని కల్పించకపోయినా అధికారులు ఇబ్బందులు పెట్టినా పంచాయతీ కార్యదర్శి ద్వారా ఎంపీడీవోకు తెలియచేయాలన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు డబ్బులు అందే విషయంలోగతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి విషయంలో అవకతవకలు జరిగాయని, వాటిని పునరావృతం కాకుండా చూసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు, పంచాయతీ కార్యదర్శికి సూచనలు చేశారు. పంచాయతీ కార్యాలయంలో వివిధ పనులపై నోటీసు బోర్డు ఏర్పాటు చేయాలని, వాటిపై వివరాలు రాసి ఉంచాలన్నారు. జీపీలో ఏడురికార్డులు మెయింటెన్ చేస్తున్నారని తెలిపారు. గ్రామసభ నిర్వహించే రోజు ముందు గ్రామంలో చాటింపు వేయించాలన్నారు. ఉపాధిహామీ కల్పతరువని, కూలీల సంఖ్యను పెంచాలన్నారు.జాబ్‌కార్డులు ఎవరివి వారివద్దనే ఉండాలని పనిచేసిన వెంటనే కార్డులో రాయించుకోవాలని పేర్కొన్నారు.

**-దారి చిన్నగా అయినయంది వాస్తవమే..:**
సరియైన సమయంలో గ్రామసభలు నిర్వహించడంలేదు. అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించిన సిటిజన్‌చార్ట్స్ వేయించాలి. గ్రామసభలో గ్రామపంచాయతీ తీర్మానించిన పనుల పరిష్కారంలో జాప్యం ఏర్పడుతుందని ఈ సమస్యలపై అధికారుల చేత విచారణ జరిపించి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తుడు బత్తిని అశోక్ మూడునెలల క్రితం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. అదేవిధంగా తానేదార్‌పల్లి గ్రామం నుంచి నమిలిగొండ వెళ్లేరోడ్డు 33ఫీట్ల రోడ్డు ఇప్పుడు పదిఫీట్లు మాత్రమే రోడ్డు మిగిలిందని, ఆ ఇరుకులోనే చెట్లను నాటడం జరిగింది. రోడ్డును వెడల్పుచేసి చెట్లు నాటాలని అశోక్ కలెక్టర్‌ను కోరడం జరిగింది. ఈమేరకు గురువారం ఏపీవోప్రేమయ్య రోడ్డునుపరిశీలించారు. 33ఫీట్ల రోడ్డు పదిఫీట్లు ఉండడం వాస్తవమేనని, పై అధికారులుస్పందించి 33ఫీట్లరోడ్డును ఏర్పాటు చేస్తే రోడ్డుకు ఇరుపక్కల మొక్కలు నాటుతామన్నారు. వాటర్‌షెడ్ నిర్మాణంలో లోటుపాట్లు ఉంటే వాటిని సరిచేసుకోవాలని కాంట్రాక్టర్‌కు చెప్పడం జరిగింది. కాగా, రోడ్డును 33ఫీట్లు చేసేదాకా పోరాటం చేస్తానని అశోక్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గాదె చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, టీఏ సునిత, ఫీల్డ్ అసిస్టెంట్ అంగిడి కవిత, గ్రామస్తులు పాల్గొన్నారు.



## వికలాంగుల పరిరక్షణ చట్టం అమలయ్యేలా చూడాలి

*జనగామ టౌన్, నవంబరు17 ప్రభాతవార్త :*
వికలాంగుల సమస్యలు పరిష్కరించి వికలాంగుల పరిరక్షణ చట్టం అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వికలాంగుల రాష్ట్ర కార్యదర్శి అరవయ్య కోరారు. జనగామ జిల్లాకేంద్రంలోని నెహ్రూపార్కువద్దగల పూసల భవనంలో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిట్ల గణేష్ ఆధ్వర్యంలో ఎన్‌పీఆర్‌డి జనగామ జిల్లా సదస్సును గురువారం నిర్వహించారు. ఈసదస్సులో రాష్ట్ర కార్యదర్శి ఎ.అరవయ్య, ఎన్‌పీఆర్‌డీ జనగామ జిల్లా అధ్యక్షుడు పాముకుంట్ల చందు పాల్గొన్నారు. ఈసందర్భంగా అరవయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు సదరం సర్టిఫికెట్ జారీచేసిన తేదీ నుంచి పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. పెన్షన్ దరఖాస్తులు మున్సిపాలిటీ, ఎంపీడీవో కార్యాలయాలలో రెగ్యులర్‌గా స్వీకరించేలా చూడాలని, జిల్లాలో బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని, 2016వికలాంగుల పరిరక్షణ చట్టంఅమలు అయేనయలా చూడాలన్నారు. వికలాంగులకు నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇండ్లలో ఐదుశాతం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు ఈసందర్భంగా డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో వికలాంగులు పాల్గొన్నారు.



## ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుల్లో రాణింపు

*జఫర్‌గడ్, నవంబరు17 ప్రభాతవార్త :*
విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుల్లోను ఆటపాటల్లోను రాణిస్తారని జఫర్‌గడ్ ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు సురేష్ తెలిపారు. మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో రాగిపిండి, బెల్లంతో తయారుచేసిన పానియాన్ని గురువారంనుంచి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ రాగిపిండి, బెల్లం ప్యాకెట్లు మండల మానవ వనరుల కేంద్రం నుంచి పాఠశాలలకు పంపిణీ కావడం జరిగిందన్నారు. తృణజాతి ధాన్యమైన రాగిపిండి ఐరన్, కాల్షియం, మెగ్నిషియం, థయామిన్, ఫోలిక్‌యాసిడ్‌తోపాటు బీకాంప్లెక్స్ వంటి విటమిన్‌లు ఉన్నా యన్నారు. వీటిని విద్యార్థులు తీసుకోవడం వలన వారు చక్కగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉ పా ధ్యా య ు డ ు ప్రేమ్‌చందర్, ఎస్ఎంసీ చైర్మన్ అనీసాబేగం పాల్గొన్నారు.



# ఒగ్గు కళాకారుల సమస్యలు పరిష్కరించాలి

*భూపాలపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త*

ఒగ్గు కథ, జానపద కళాకారులు ఎదుర్కోంటున్న సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఒగ్గు కథ జానపద కళాకారుల సంఘం రాష్ట్ర గౌరవ అద్యక్షుడు పెంబర్తి నరహరి, అద్యక్షుడు కోడూరు సత్యనారాయణ అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని ఇందిరాభవన్‌లో గురువారం ఒగ్గు కళాకారుల సంఘం ప్రధమ మహాసభ ఉడుత మల్లయ్య అద్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా సంఘం రాష్ట్ర గౌరవ అద్యక్షుడు పెంబర్తి నరహరి, అద్యక్షుడు కోడూరు సత్యనారాయణ, గౌరవ సలహాదారులు ఉడుత రవీందర్, వర్కింగ్ ప్రసిడెంట్ బెల్లం పరమేష్, గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ఉపాద్యక్షుడు కాడబోయిన లింగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ తరతరాలుగా ఒగ్గు కధను నమ్ముకొని జీవిస్తున్న కళాకారులకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రోతా ్సహం అందటం లేదని అన్నారు. నేడు ప్రపంచీకరణ నేపద్యంలో ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందటం లేదని, కొద్ది మంది మాత్రం సినీ పరిశ్రమకు వెళుతున్నారని అన్నారు. ఈ క్రమంలో ఒగ్గు కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించి గుర్తింపు కార్డులతో పాటు ఐదు వేల పారితోషికం అందజేయాలని డిమాండ్ చేశారు. ఒగ్గు కళాకారులు చేపట్టే పోరాట కార్యక్రమాలకు మా మద ్దతు ఉంటుందని సీఐటియు జిల్లా నాయకులు బందు సాయిలు, బుర్రి కుమారస్వామి వెల్లడించారు. అనంతరం సంఘం జిల్లా కమిటీని ఎన్నుకు న్నారు. గౌరవ అద్యక్షులుగా మాదం ఐలయ్య, గౌరవ సలహాదారులుగా చేపూరి ఓదెలు, అద్యక్షు లుగా ఉడుత మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా గౌడ శ్రీనివాస్, ఉపాద్యక్షులుగా పేరబోయిన సంపత్, మేరుగు సురేష్, బూర్గుల రవి, శ్రీకాంత్, గౌడ ప్రభాకర్, రాకేష్, ఓదెలు ఎన్నికయ్యారు.

## తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా బచ్చల ఎర్రయ్య

*మహాముత్తారం, నవంబర్ 17, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం మాదారం గ్రామానికి చెందిన బచ్చల ఎర్రయ్యను ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు పట్టం ఉపేందర్ ప్రకటించినట్లు పేర్కొన్నారు. ములుగు జిల్లా మేడారంలో రెండు రోజుల పాటు జరిగిన ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు. ఈసమావేశానికి ఆదివాసీ ఏక్తా పరిషత్ జాతీయ కో–ఆర్డినేటర్ ప్రేమ్‌కుమార్ గెడం హజరై మాట్లాడినట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. 20సంవత్సరాలుగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బలో జాతి విముక్తి కోసం సేవలందించిన బచ్చల ఎర్రయ్యను రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమించినట్లు తెలిపారు.

## చూపరులను ఆకట్టుకున్న గంగిరెద్దు విన్యాసాలు

*మహాముత్తారం, నవంబర్ 17, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని యామన్‌పల్లి గ్రామంలో గురువారం గంగిరెద్దు విన్యాసాలు చూపరులను ఆకట్టుంది. దీంతో పలువురు గంగిరెద్దు విన్యాసాన్ని చేసేందుకు తరలి వచ్చి కనువిందుగా తిలకరించారు. రానున్న సంక్రాంతి పర్వదినాన అత్యధికంగా గంగిరెద్దులు గ్రామాల్లోని ఇండ్ల ముందర బసవన్నల వలె ప్రత్యక్షమై పండుగ వాతావరణాన్ని నింపడం ఆనవాయితీ. కాగా ప్రస్తుతం మాత్రం యామన్‌పల్లి గ్రామంలో గంగిరెద్దుల విన్యాసాలను వాటి నిర్వాహకులు జరిపిస్తున్నారు. ప్రభుత్వం గంగిరెద్దుల వారికి ఆర్థిక సహయం అందజేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గ్రామాలలో పోడు గ్రామ సభలు

*కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని జాదారావుపేట, పరికిపల్లి, మేడిపల్లి, కటుకుపల్లి హబిటేషన్‌లలో యఫ్ఆర్‌సి కమిటీ ఆధ్వర్యంలో అధికారులు గురువారం గ్రామ సభలను నిర్వహించారు. సభలో సర్వే చేసిన దరఖాస్తుల వివరాలు చదివి వినిపించి తీర్మాణాలు చేశారు. పోడు హక్కుల చట్టం 2005ననుసరించి 13డిసెంబర్ 2005 కన్నా ముందు పోడు చేసుకొని సాగులో ఉన్న వారికి హక్కు పత్రాలను ఇవ్వడం కోసం సర్వేను చేపట్టినట్లు వారు తెలిపారు. కావున గ్రామ సభల్లో జరిగిన తీర్మాణాలు, ప్రతిపాదనలను జిల్లా కమిటీకి పంపడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభలలో సంబంధిత యఫ్ఆర్‌సి కమిటీ ఛైర్మన్, సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు. యఫ్ఆర్ఓలు, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు, యఫ్‌బిఓలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయాలి

**-కాటారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

*కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త*



విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనాన్ని ఏర్పాటు చేయాలని కాటారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు. గురువారం కాటారం మండలంలోని గంగారం గ్రామంలో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను ఎంపిడిఓ ఆంజనేయులు స్థానిక సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డితో కలిసి సందర్శించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఇరువురు మధ్యాహ్న భోజనాన్ని చేశారు. విద్యార్థులకు పాఠశాలలో ఏమైనా అసౌకర్యాలు ఉన్నాయానే దానిపై ఆరా తీశారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థులకు టై బెల్టుల పంపిణీ

*కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని సుందరాజ్‌పేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గురువారం టై బెల్టులను సర్పంచ్ అజ్మీర రఘురాం నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమేశ్వర్ అధ్యక్షతన వహించారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు, పాఠశాల ఉపాధ్యాయులు ముఖ్య అతిధిగా హజరై మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్తులే చదువుతునా్రని, ఇలాంటి విద్యార్థులకు దాతలు ముందుకు రావడం సంతోషకరమన్నారు. ముఖ్యంగా ఇదే పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు ఠాకూర్ శిరీష బాయ్ టై బెల్టులను విద్యార్తులకు దాతగా ముందకు రావడం సంతోషకరమన్నారు. సర్పంచ్ రఘురాం మాట్లాడుతూ..పాఠశాలలో ఇలాంటి వారు ఉండడం గర్వకారణమని అన్నారు. ఇదే ఉత్సాహంతో గ్రామ ప్రజలు కూడా తమ ప్లిలలను పాఠశాలలో చేర్పించడం జరుగాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నవీన్‌రెడ్డి, భాస్కర్‌లు పాల్గొనగా గ్రామస్థులు దాత ఠాగూర్ శిరీష బాయ్‌ని అభినందించారు.

## ఎస్‌బిఐ ఆపరేషన్ మేనేజర్ విచారణ

*కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త*

కాటారం ఎస్‌బిఐ మేనేజర్ వెంకన్న వైఖరిపై బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కాగా గురువారం ఎస్‌బిఐ ఆపరేషన్ మేనేజర్ సుబ్రహ్మణ్యం విచారణ చేపట్టారు. ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు, ఖాతాదారులను వాస్తవాలను అడిగి తెలుసుకున్నారు. వైఖరి మార్చుకొని ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలని మేనేజర్‌ను ఆదేశించినట్లు తెలిపారు. ప్రవర్తన మార్చుకోకపోతే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిపారు.




## పశువులకు ముద్దచర్మ వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్

*మహాముత్తారం, నవంబర్ 17, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో పశు వైద్యాధికారి డా.వెంకటేష్ పశువులకు ముద్దచర్మ వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. శ్రీనివాస్, రమేష్, సారయ్య, పోచయ్య హాజరయినట్లు తెలిపారు. కాగా ములుగుపల్లి గ్రామంలో 176పశువులకు వ్యాక్సినేషన్ వేసినట్లు పశు వైద్యాధికారి డా.వెంకటేష్ తెలిపారు.

## ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

*కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఎడ్ల సుస్మిత–సతీష్ దంపతులు రూ.31వెయ్యి 116లు విరాళంగా గురువారం అందజేశారు. ఈసందర్భంగా ఎడ్ల సుస్మిత–సతీష్ దంపతులను ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు పసుల రాంచందర్, జక్కు మొగిలి, ప్రచార కార్యదర్శి కొట్టె ప్రభాకర్, మేకల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**-ధన్వాడ ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్**

*కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త*

విద్యార్థుల విద్యాభివృద్ధిరి ఉపాధ్యాయులు కృషి చేయాలని ధన్వాడ ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్ అన్నారు. గురువారం కాటారం మండలంలోని ధన్వాడ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, కాటారం ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులతో పాటు 50శాతం ఉపాధ్యాయులతో పాఠశాల పముదాయ సమావేవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ..పిల్లల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, పిల్లల యొక్క సృజనాత్మక శక్తి బయటికి తీసుకు వచ్చి విధంగా ఉపాధ్యాయులు పిల్లలో అన్ని రకాల సమర్థ్యాలు సాధించాలని చెప్పారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్, అసిస్టెంట్ సెక్రటరీ బి.గణపతి నాయక్, ఆర్‌పిలు రఘునందన్, సత్యం, సురేష్ రావు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.





## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఉదయకు బంగారు పతకం

*భూపాలపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గనిలో పనిచేస్తున్న ఎం ఉదయ అథ్లెటిక్స్ పోటీలలో బంగారు పతకం సాధించారు. నవంబర్ 6,7 తేదీలలో ఎన్‌సిఎల్‌లో నిర్వహించిన కోలిండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పరుగుపందెం విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి బంగారు, రజత పతకంను సాధించారు. ఈ సందర్భంగా గురువారం జీఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ఉదయను అభినందించారు. కోలిండియా స్థాయి పోటీలలో పాల్గొని బంగారు పతకంను సాధించి భూపాలపల్లి ఏరియాకు గౌరవం తీసుకువచ్చినందున అభినందనలు తెలిపారు. ఎస్ఓటుజిఎం విజయప్రసాద్, పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి రాజు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, కో ఆర్డినేటర్ ప్రవీణ్, కమ్యూనికేషన్ సెల్ కో ఆర్డినేటర్ ఉత్తమ్‌కుమార్ మల్లిక్, కో ఆర్డినేటర్ పాక శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ప్రథమ చికిత్సతో ప్రాణాపాయం నుండి రక్షించవచ్చు

*భూపాలపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త*




ప్రథమ చికిత్సతో బాధితులను ప్రాణాపాయం నుండి కాపాడవచ్చని భూపాలపల్లి పట్టణంకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ తౌటం ప్రధాన్ అన్నారు. భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం హెల్త్ క్లబ్, రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యాంప్రసాద్ అధ్యక్షతన అత్యవసర సమయంలో ప్రథమ చికిత్స-అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రధాన్ మాట్లాడుతూ గుండెనొప్పి, శ్వాస సంబంధిత, అగ్నిప్రమాదం, విద్యుత్ ప్రమాదం, నీటిలో మునిగిపోవటం మరియు తేలు, పాము వంటి విషపురుగుల కాటు నుండి రక్షించుకోవటం కోసం ప్రథమ చికిత్స పద్ధతులను విద్యార్థులకు నమూనాలతో వివరించారు. డాక్టర్ లింగమూర్తి, డాక్టర్ అనూషలతో కూడిన డాక్టర్ల బృందం ఆరోగ్య సంబందిత వైద్య విషయాలపై అవగాహన కల్పించటంతో పాటు సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం విద్యార్థులకు దంతవైద్యులు పరీక్షలు నిర్వహించారు.

## జంగేడు పాఠశాలలో బాలల పార్లమెంట్

*భూపాలపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త*

జంగేడులోని మండల పరిషత్ పాఠశాలలో గురువారం జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు పిల్లలలో 21వ శతాబ్ధం నాయకత్వ లక్షణాలు పెంపొందించుటకు బాలల పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించటం జరిగింది. ఇందులో 11 మంది విద్యార్థులు పోటీ చేయగా బ్యాలెట్ పేపర్‌ల సహాయంతో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో జై ఆనంద్ రాజు అనే విద్యార్థి 25 ఓట్ల తేడాతో గెలుపొంది ప్రధానమంత్రి అయ్యారు. ఈ కార్యక్రమంను హెచ్ఎం లింగయ్య నిర్వహించగా పివోగా రమేష్, ఏపిఓగా శోభారాణి, పోలింగ్ ఆఫీసర్స్‌గా స్వామి, రాధికలు పాల్గొన్నారు.




## సదరం క్యాంపును పకడ్బందిగా నిర్వహించాలి

*భూపాలపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త*



జిల్లాలో దివ్యాంగుల ధృవీకరణ కోసం సదరం క్యాంపులను పకడ్బందిగా నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో సదరం క్యాంపుల నిర్వహణ విషయంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో సదరం సర్టిఫికెట్‌ల విషయలో ధరఖాస్తులు వస్తున్నాయని, వీటిని మానవతా దృక్పదంతో త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జిల్లాలో 6965 మంది దివ్యాంగులకు ప్రభుత్వం ప్రతి నెల రూ. 3016 ఆసరా పెన్షన్ అందిస్తుందని, వీటిలో సకాలంలో రెనివల్ చేయనందున 724 మందికి పించన్ ఆగిందని అన్నారు. ప్రతి వారం 3 రోజులు 100 స్లాట్ల చొప్పున సదరం క్యాంపులు నిర్వహించి రెన్యూవల్ ధరఖాస్తులు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 2251 మంది ప్రజలకు తాత్కాలిక సదరం సర్టిఫికెట్‌లు జారీ చేసామని, వాటిలో 1205 మంది సర్టిఫికెట్‌ల గడువు ముగిసిందని, 22 మంది గడువు డిసెంబర్‌లో, 1043 మంది గడువు వచ్చే ఏడాదికి ముగుస్తుందని, లబ్ధిదారుల గడువు ముగిసేలోగా రెన్యూవల్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వారంలో మూడు సార్లు క్యాంపులు ప్రత్యేకంగా నిర్వహించి రెన్యూవల్ ధరఖాస్తులను పూర్తిచేయాలని, జిల్లా మొత్తం ఒక్కసారి కాకుండా 3,4 మండలాలకు కలిపి సదరం క్యాంపులను నిర్వహించాలన్నారు. సదరం సర్టిఫికెట్‌ల మంజూరు విషయంలో కొంత మంది అధికారులు అలసత్వం వహిస్తున్నారని, దీనిని ఆసరాగా చేసుకొని మధ్యవర్తులు డాక్టర్లు, మీసేవా వారు డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందుతుందని, వీరిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సదరం సర్టిఫికెట్‌ల విషయంలో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే ఉన్నతాధికారులకు పిర్యాదు చేయాలని వెల్లడించారు. సదరం సర్టిఫికెట్‌ల విషయంలో వైద్య అధికారులు కొంత మానవతా దృక్పదంతో పని చేయాలని అర్హత కలిగిన వారికి సర్టిఫికెట్‌లను జారీ చేయాలని సూచించారు. ఈ డిఆర్‌డిఏ పిడి పురుషోత్తం, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ దనసరి శ్రీరాం, డిసిహెచ్ఎస్ డాక్టర్ సంజీవయ్య పాల్గొన్నారు.

## జిఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా సేవలు అందించటం సంతోషంగా ఉంది

*భూపాలపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త*



నిరుపేద కుటుంబాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సేవలను అందించటం, ఉపాధి అవకాశాల కోసం ఏర్పాటు చేసిన జిఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా సేవ చేయటం సంతోషంగా ఉందని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, ట్రస్ట్ సెక్రటరి జనరల్ గండ్ర గౌతమ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ పొంది, సర్టిఫికెట్‌లను సుమారు 500 మందికి నిరుద్యోగులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వర్గీయ గండ్ర మోహన్‌రెడ్డి పేరు మీద ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా పలు సేవా, సామాజిక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. సీఎం కేసిఆర్ ఉద్యోగ ప్రకటన చేసిన నాటి నుండి నియోజక వర్గ పరిధిలోని దాదాపు 1000 మంది విద్యార్థులకు ఉచితంగా టెట్, ఎస్ఐ, కానిస్టేబుల్ తరగతులను ఉచితంగా నిర్వహించి బోజన సదూపాయం కల్పించామని, అదే విధంగా నిరుద్యోగులకు స్టడీ మెటేరియల్‌ను పంపిణీ చేయగా అనేక మంది ఉత్తీర్ణత సాధించటం హర్షనీయమన్నారు. అదేవిధంగా నియోజక వర్గ ప్రజల కోసం 108 వాహనం, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో వైకుంఠ రథంను అందించామని వెల్లడించారు. యువతకు క్రికెట్ టోర్నమెంట్స్, ఉచితంగా డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్‌లను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపాలిటి చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్‌రెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు బుర్ర రాజు, పాలకుర్తి రఘుపతి, శ్రీకాంత్ పటేల్, గమల్ల ప్రేమ్, ముత్తు పాల్గొన్నారు.

## తెలంగాణలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

**-టిఆర్ఎస్‌ను విమర్శించే హక్కు ప్రతిపక్షాలకు లేదు**

**-భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి**

*భూపాలపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త*



అభివృద్ధి ప్రగతి పథంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెలుతుంటే పని, పస లేని ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో గణపురం మండలంకు చెందిన కళ్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్‌లను పంపిణీ చేశారు. రూ. 14,80,500 సీఎం సహాయనిధి, రూ. 44,05,104 కళ్యాణలక్ష్మి చెక్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ సీఎం కేసిఆర్ మానస పుత్రిక కళ్యాణలక్ష్మి అని నిరుపేదలైన అమ్మాయిలకు ఏ విధమైన పైరవీలు లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందజేయటం జరుగుతుందన్నారు. సీఎం కేసిఆర్ అమలు చేసు ్తన్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతుండగా కొంత మంది ఆరోపణలు చేయటం సరికాదన్నారు. నాయి బ్రాహ్మణులకు, రజకులకు ఉచితంగా 200 యూనిట్‌ల వరకు విద్యుత్ చార్జీల మాఫీ, ముదిరాజ్‌లకు 100 శాతం రాయితీతో చేప, రొయ్య పిల్లలను పంపిణీ చేస్తూ చెరువులపై పూర్తి హక్కును వారికి కల్పించిన ఘనత కేసిఆర్‌కు దక్కుతుందన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించని రోగాలకు తమ సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న నిరుపేదల కుటుంబాలకు సీఎం సహాయనిధి నుండి చెక్‌లను అందజేయటం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ ప్రభుత్వం

**- అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి రామచంద్రయ్య**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 17, ప్రభాతవార్త:*

దేశంలో రెండవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ ఊడిగం చేస్తుందని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి రామచంద్రయ్య అన్నారు. గురువారం మండలంలోని బ్రాహ్మణపల్లి లక్ష్మీపురం గ్రామంలో ఏఐకెఎంఎస్ మండల 6వ మహాసభను మండల ప్రధాన కార్యదర్శి కొమురెల్లి సోమిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్ వ్యవసాయం పేరుతో నల్లచట్టాలు తీసుకువచ్చి రైతుల బ్రతుకులను నడిరోడ్డుకు మీదకు తీసుకువచ్చారని, అందుకే రైతాంగం తిరుగుబాటు చేసిందని గుర్తు చేశారు. రైతాంగాన్ని నష్టపరిచే విధంగా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ఫలితాలను సాగిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుజ్జు దేవేందర్, ఎస్కె తాజ్ పాషా, కస్న బోయిన ఐలయ్య, వెంకట్ రెడ్డి, లక్ష్మయ్య, చారి బద్రయ్య, ఎల్లయ్య, లాలు, జగన్, బుచ్చిమల్లు, మొగిలి, గంగమ్మ, వెంకట నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా సీతారామచంద్ర స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

**- ఆలయంలో పూజలు చేసిన భక్తులు**

*మహబూబాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త:*

మండలంలోని రెడ్యాల గ్రామానికి చెందిన ప్రజలు కొన్ని సంవత్సరాలుగా నిత్యం వివిధ రకాల ఘర్షణ వాతావరణంలో ఉండేవారు. అలాంటి గ్రామ ప్రజలను కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి గత సంవత్సరం గ్రామంలోనే తన స్వంత స్థలంలో సీతాలక్ష్మణ హనుమాన్ సమేత శ్రీరామచంద్ర స్వామి ఆలయాన్ని నిర్మించారు. గురువారం ఈ ఆలయానికి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని గ్రామ ప్రజలతో పాటు మండలంలోని చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో స్వామివారి కళ్యాణానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డితో పాటు వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు స్వామివారిని దర్శించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



# విద్యార్థిపై దాడి సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి

**- కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 17, ప్రభాతవార్త:*

ఇటీవల మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ముత్యాలమ్మ గూడెం ఆశ్రమ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని ప్రవళికను తెలుగు ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న సూర్యం విద్యార్థిని మెడ నరాలపై బలంగా కొట్టడంతో స్పృహ తప్పి వెంటనే కిందపడిపోవడంతో వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారని ఈ సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినిని నాయకులు పరామర్శించారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎర్రయ్య, గిరిజనాధికారి సత్యవతిలకు ఆశ్రమ పాఠశాలలో ఉన్న సమస్యలపై విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హేమానాయక్, రాజేష్, సురేందర్, నాగరాజు, మహేందర్, పాల్గొన్నారు.




# అడుగడుగునా మహిళలకు అవమానాలే

**- అసభ్య ప్రవచనాలు చెప్పే గరికపాటిని అరెస్టు చేయాలి**

**- ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి. సంధ్య**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 17, ప్రభాతవార్త:*

తన ప్రవచనాలలో అడుగడుగునా మహిళలను అవమాన పరుస్తూ వారి వేష బాషలను హేళన చేస్తున్న ప్రచనక కర్త గరికపాటిని నర్సింహారావును అరెస్టు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యు) జాతీయ కన్వీనర్ వి. సంధ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘం ఆధ్వర్యంలో గరికపాటి దిష్టిబొమ్మను అంబేద్కర్ సెంటర్లో దగ్ధం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు, పురుషులు సమానత్వాన్ని బోధించాల్సిన గరికపాటి నర్సింహారావు మహిళల వేష ధారణ వలనే అత్యాచారాలు జరుగుతున్నాయని, అత్యాచారాలకు, లైంగిక వేధింపులకు మహిళలే కారణమని చెప్పటం సిగ్గుచేటన్నారు. పెద్ద మనుష్యులుగా ప్రవచన కర్తలుగా చెలామణి అయ్యే గరికపాటి నర్సింహారావు ఇలాంటి పదజాలం చేయడం మహిళలను కించపరిచేవిధంగా ఉందన్నారు. వెంటనే ఇలాంటి వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, ఇలాంటి వ్యక్తిపై కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. సుభద్ర, ఊకె పద్మ, నిర్మల, నర్మద, ఐలమ్మ, సరళ, కల్పన, అనూరాధ, లక్ష్మి, రాములమ్మ, సుగుణ, వరలక్ష్మి, గుజ్జు క్రిష్ణవేణి, శారద, భిన్నమ్మ, రమ, తదితరులు పాల్గొన్నారు.




# సుకన్య సమృద్ధి ఖాతా పథకం వరం లాంటిది

**- అసిస్టెంటు సూపరింటెండెంట్ పోస్టల్ అధికారి సైదానాయక్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 17, ప్రభాతవార్త:*

సుకన్య సమృద్ధి ఖాతా పథకం బాలికలకు గొప్ప వరమని తపాలా శాఖ అసిస్టెంటు సూపరింటెండెంట్ పోస్టల్ అధికారి సైదానాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తపాలా శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మా తపాలా శాఖ ఆధ్వర్యంలో సుకన్య సమృద్ధి ఖాతాల బేటీ బచావో బేటీ పడావో అనే నినాదంతో వినూత్నమైన కార్యక్రమాన్ని చేపడుతూ బంగారు చిట్టితల్లుల కోసం పది సంవత్సరాలలోపు వయస్సు గల బాలికల బంగారు భవిష్యత్తు కొరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. పిల్లల భవిష్యత్తు కొరకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న బాలికల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగి ంచుకో వాలన్నారు. బాలికల పేరు మీద సుకన్య సమృద్ధి కొత్త ఖాతాలు తీసుకు నేందుకు దగ్గరలో ఉన్న తపాలా కార్యాలయాలను సంప్రదించాలని కోరారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# ఫ్లెక్సీ ఏర్పాటుకు మున్సిపల్ అనుమతి తప్పనిసరి

**- మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి**

*మహబూబాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త:*

ఎవరైనా సరే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రకటనల కోసం ప్లెక్సీల ఏర్పాటు చేసుకుంటే తప్పనిసరిగా



మున్సిపల్ శాఖ అనుమతి తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతూ ప్లెక్సీల ఏర్పాటుచేసుకొనుటకు వచ్చు వారికి మున్సిపల్ శాఖ నుండి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, ఇది ఈ నెల 17 నుండి అమలులోకి వస్తుందన్నారు. దీనిని ప్రతి ప్లెక్సీ షాపు యజమానులు పాటించాలని, లేనియెడల లైసెన్సులు రద్దు చేసి షాపును సీజ్ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

# మహిళ రక్షణచట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

*గార్ల, నవంబర్17 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో మహిళ రక్షణచట్టాలను పకడ్బందిగా అమలు చేయకపోవడంతో రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని,



రక్షణ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఐద్వ జిల్లా అద్యక్షురాలు కందునూరి కవిత డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మంగపతిరావు భవన్‌లో ఏర్పాటు చేసిన ఐద్వమండల కమిటి సమావేశంలో ఆమే పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో తెరాస పార్టిలు అధికారంలోకి వచ్చాక చిన్నారుల నుండి వృద్దుల వరకు హింసలు, మహిళలపై అత్యాచారాలు మితిమీరి పోతున్నాయని, గల్లిగల్లికి బెల్టుషాపులతో మద్యం ఏరులై పారుతున్నాయని, సామాన్య ప్రజలు, యువత మద్యానికి బానిసై కుటుంబాలు రోడ్డున పడుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ఈనెల21న స్థానిక వర్తక సంఘభవన్‌లో నిర్వహించ తలపెట్టిన ఐద్వ మండల మహసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహిళలు ఎదుర్కోంటున్న సమస్యలపై భవిష్యత్‌లో నిర్వహించబోయే పోరాటాల రూపకల్పన జరుగనున్న మండల మహసభకు రాష్ట్రఅద్యక్షురాలు మల్లు లక్ష్మీ, ఇతర ముఖ్య నాయకులు పాల్గొనున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకురాలు తాళ్ళపల్లి రమా, అలవాల సత్యవతి, చింత మౌనిక, కె.సుజాత, నాగమణి, ఉమా, పద్మ, తదితరులున్నారు.

# ట్రాన్స్‌జెండర్లు గుర్తింపు పత్రం కోసం ధరఖాస్తు చేసుకోవాలి

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 17, ప్రభాతవార్త:*

జాతీయ గుర్తింపు పత్రం కోసం ట్రాన్స్‌జెండర్లు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి నర్మద గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇప్పటికే జాతీయ గుర్తింపు పత్రం పొంది ఉన్నవారు లింగమార్పిడి, వ్యక్తుల ఆర్థిక పునరావాస పథకం కోసం ధరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం మహిళ, పిల్లల, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

### సిఐలు మోహన్ రావు, సత్యనారాయణ

తొర్రూరు, నవంబర్ 17, ప్రభాతవార్త

సమాజంలో రోజురోజుకు జరుగుతున్న వివిధ నేరాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని సిసిఎస్ సిఐ మోహన్ రావు, తొర్రూరు సిఐ సత్యనారాయణ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని వికాస్ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు షీ టీం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్‌ల ఆధ్వర్యంలో మహిళలపై లైంగిక వేధింపులు, అక్రమ రవాణాపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీటీం పనివిధానం, మహిళల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు, ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ నేరాలు, ఈవ్‌టీజింగ్ తదితర అంశాలపై విద్యార్థినులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం వికాస్ పాఠశాల ప్రిన్సిపాల్ వేణుమాధవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బాలికలు, మహిళల రక్షణకు తెలంగాణ ప్రభుత్వం ఎన్నో చట్టాలను తీసుకువచ్చిందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే వెంటనే షీటీంను ఆశ్రయించాలని, నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. బాలికల రక్షణ కోసం పోక్సో యాక్టు, బాల్య వివాహాల వ్యతిరేక చట్టాలు ఉన్నాయన్నారు. మహిళలు, యువతులు విపత్కర సమయాల్లో ఉన్నప్పుడు డయల్ 100, 181, 1098కి ఫోన్ చేసి సమస్య తెలిపితే పోలీస్ శాఖ సత్వరమే స్పందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం ఎస్సై ఎండీ గాలిక్, ఏఎస్ఐలు ఆనంద్‌రావు, రాజేశ్వరి, వికాస్ పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్‌గౌడ్, భరోసా టీం సిబ్బంది జయశ్రీ, సిబ్బంది ఊర్మిళ, సైబర్ క్రైమ్ సిబ్బంది శ్రీకాంత్, పాఠశాల పిఈటీ సురేష్, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత వైద్య సేవలు అభినందనీయం

పెద్దవంగర,నవంబర్ 17,ప్రభాతవార్త

పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందించదగ్గ విషయమని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ అవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రుర్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం,బిపి,షుగర్ పరిక్షలను ప్రారంభించి ఆయన మాట్లాడారు.పేద ప్రజలకు ఉచిత బిపి,షుగర్ పరిక్షలు చేయడం గోప్ప విషయమని తెలిపారు.వైద్య ఖరిదైన నేపథ్యంలో ప్రజలు ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మొత్తం 126 మందికి పరిక్షలు నిర్వహించగా 35 మందికి షుగర్ ఉన్నట్లు గుర్తించాన్నారు.వారిని హస్పిటల్‌కి వెళ్లి చికిత్స తీసుకోవానలి సూచించారు.ఈ కార్యక్రమం నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రుర్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ చైర్మన్ వెంకటేశ్వర్లు, అధ్యక్షులు వేణుగోపాల్,కృష్ణమూర్తి, రిజయన్ సెక్రటరి సురేష్,నాయకులు నిమ్మల శ్రీనివాస్,పుల్లయ్య,గ్రామస్థులు తదితరులు పాల్గోన్నారు.




## చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ అవిష్కరణ

పెద్దవంగర,నవంబర్ 17,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో చెకుముకి టాలెంట్ టెస్ట్ 2022 పోస్టర్‌ను జన విజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షులు ఎర్రోజు విజయ్‌కుమార్ ఉపాధ్యాయులతో కలిసి పోస్టర్‌ను అవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ ఈనెల 18న పాఠశాల స్థాయి,22న మండలస్థాయి,27వ తేదిన జిల్లా స్థాయిలో టెస్ట్‌లను నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చెక్‌ముకి టాలెంట్ టేస్ట్‌ను రాసే విధంగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జేవివి అధ్యక్షులు కొక్కుల శ్రీధర్,సభ్యులు వెంకన్న,శ్రీనివాస్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.



## మేప ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

జనగామ టౌన్, నవంబరు17 ప్రభాతవార్త :

ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అఫీషియల్స్(మేప) ఆధ్వర్యంలో గ్రూప్ వన్, గ్రూప్ టు పరీక్షలకు సిద్ధమవుతున్న పేద ముదిరాజ్ బిడ్డల కోసం మేప జనగామ జిల్లా ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా ఎస్ఐ, కానిస్టేబుల్ క్వాలిఫైడ్ అయిన ముదిరాజ్ బిడ్డలకు డాక్టర్ భిక్షపతి పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యావేత్త కీర్తి వీరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకోసం ఉచిత పుస్తకాల పంపిణీ ఎంతో ఆనందాన్ని ఇస్తుందని, ముఖ్యంగా ముదిరాజులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎదుగుదల అవసరం అన్నారు. కార్యక్రమంలో పిట్టల కుమార్, పిండేల శ్రీనివాస్, దండు శ్రీనివాస్, నీల యాదగిరి, కాగితాల అజయ్, పిట్టల సురేష్‌తోపాటు కాకతీయ యూనివర్శిటీ విద్యార్థులు పాల్గొన్నారు.




## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు17 ప్రభాతవార్త :

మండలంలోని తానేదార్‌పల్లి గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌ఫూర్ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఎం.కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ శిబిరంలో షుగర్, బీపీ ఉన్నటువంటి వారిని పరీక్షించి రోగులకు ఉచితంగా మందులు అందచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా హన్మకొండలోని శరత్‌కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో కంటిపరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షల ద్వారా ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేయబడుతుందని కరుణాకర్ తెలియచేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఆమంచ మధుసూదన్, కోశాధికారి నాయిని విజయచందర్ పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## బాధిత కుటుంబాలకు పరామర్శా

పెద్దవంగర,నవంబర్ 17,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అవుతాపురం గ్రామానికి చెందిన తెరాస సీనియర్ నాయకులు లింగాల నారయణ,చిట్యాల గ్రామానికి చెందిన తిమ్మిది పెద్ద సోమయ్యలు అనారోగ్యాలతో మృతి చెందగా తెరాస మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య నాయకులతో కలసి వారి పార్థివదేహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట ఇంచార్జి సర్పంచ్ ఈదురు లచ్చమ్మ, నాయకులు హరిష్,పరమేష్, యాకయ్య,సుదర్శన్, యశ్వంత్, వెంకటాద్రి ,సైదులు,వెంకన్న,వెంకన్న నాయక్,సంజయ్, కృష్ణమూర్తి, సత్తయ్య తదితరులు పాల్గోన్నారు.



## గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

పెద్దవంగర,నవంబర్ 17,ప్రభాతవార్త

పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన గిరిజన జెఏసి నాయకులు ఎంపిటిసిల ఫోరం మహబుబాబాద్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిందర్ నాయక్,మాజీ జడ్పీటిసి జాటోతు కమాలకర్‌నాయక్,తొర్రుర్ మాజీ సర్పంచ్ ధారవత్ రాజేష్ నాయక్,బానోతు రాకేష్‌లు మత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులు ఎదుర్కోంటున్న సమస్యల గురించి వివరించారు.గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు వారు తెలిపారు.



## ఏఎన్‌ఎంల రాష్ట్ర మహాసభ వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన జడ్పీచైర్మన్

జనగామ టౌన్, నవంబరు17 ప్రభాతవార్త :

జనగామ జిల్లాలోని జిల్లాపరిషత్ కార్యాలయంలో ఈనెల 20వ తేదీన హైదరాబాద్ ఆర్‌టీసీ కళ్యాణ మండపంలో జరగనున్న 2వ ఏఎన్‌ఎంల రాష్ట్ర మహాసభ వాల్‌పోస్టర్‌ను జనగామ జిల్లాపరిషత్ చైర్మన్, టీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్‌కెవి జిల్లా అధ్యక్షులు వేముల నర్సింగం, ఏఎన్‌ఎంలు కోమల, పావని, సుగుణ, రాజలక్ష్మి, యాదలక్ష్మి, పద్మశ్రీ, భాగ్యలక్ష్మి, విజయ, జ్యోతి, శ్రీదేవి, సంధ్యారాణి, మరియా తదితరులు పాల్గొన్నారు.



## సేంద్రీయ వ్యవసాయమే రైతులకు మేలు

*గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త*

రైతులు సేంద్రీయ విధానంలోనే వ్యవసాయ సాగు కొనసాగించాలని లోడి



స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ విజయ్‌పాల్‌రెడ్డి కోరారు. మండలంలోని భూపతిపేట గ్రామంలో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉజ్వల-3 ప్రాజెక్టులో భాగంగా గురువారం సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు అక్కడి రైతువేదిక భవనంలో నిర్వహించచన అవగాహన సమావేశంలో విజయ్‌పాల్‌రెడ్డి మాట్లాడుతూ సే ంద్రీయ వ్యవసాయ విధానాలను వివరించారు. జీవామృతాన్ని తయారు చేసుకునే విధానంపై డెమో నిర్వహించారు. ఈ సందర్భంగా సుగర్‌లెస్ వరి విత్తనాలు నవారా, బ్లాక్ రైస్ రకాలను రైతులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు కోఆర్డినేటర్ పెదకాసు కుమారస్వామి, శ్రీను, భాస్కర్, తోట వెంకన్న, రిసోర్స్ పర్సన్ హుసేన్, ప్రాజెక్టు ఇంప్లిమెంటర్ సురేష్, లోడి కార్యకర్తలు పిచ్చిరెడ్డి, యశోద తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో ఉద్యోగాలు ఆదివాసులకే ఇవ్వాలి

*గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త*



ఏటూరునాగారంలో నూతనంగా ఏర్పాటు చేసిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగాలను గిరిజనేతరులకు కట్టబెటి ఆదివాసీలకు అన్యాయం చేసారని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు తాటి సుధాకర్ ఆరోపించారు. గూడూరులో గురువారం జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలకు ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా నియామకాలు కుట్రపూరితంగా చేపట్టారని ఆరోపించారు. దీనిపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ దాని అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం విచారక రమన్నారు. ఆదివాసీలకు జరిగిన అన్యాయంపై ఎఎస్‌పి ఆధ్వర్యంలో ఈ నెల 21న చేపడుతున్న ఏటూరునాగారం ఐటిడిఎ ముట్టడి కార్యక్రమానికి ఆదివాసీలు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి మండల అధ్యక్షుడు దారం సాంబరాజు, కొటెం లక్ష్మయ్య, చాట్ల నరేష్, సనప వెంకన్న పాల్గొన్నారు.

## బిసి గణన చేపట్టాలంటూ డిమాండ్

*కేసముద్రం, నవంబర్ 17, ప్రభాతవార్త*

జనాభాలో సగానికి పైగా ఉన్న బిసి జానాభా అన్ని రకాలుగా వెనకబడిపోతున్న తరుణంలో వెంటనే బిసి గణన చేపట్టాలని డిమాండ్



చేస్తూ చేపట్టిన కోటి ఉత్తరాల ఉద్యమంలో భాగంగా గుజరాత్‌లో ఉద్యమకారులు తమ గళం వినిపించారు. కోటి ఉత్తరాల ఉద్యమ రూపకర్త డాక్టర్ అశోక్ ఆధ్వర్యంలో కేసముద్రం నుండి రాష్ట్ర కన్వీనర్ సామల నర్సయ్య బృందం చేపట్టిన గుజరాత్ రాష్ట్ర పర్యటనలో భాగంగా బుధవారం రాత్రి సబర్మతిలోని గాంధీజీ ఆశ్రమాన్ని సందర్శించి నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బిసి గణన చేపట్టి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ బృందంలో దాసరి శ్రీను, చలమల్ల సుధాకర్, కిరణ్, సామల ఉపేందర్, సామల రమేష్, సామల సూరి, సాంబయ్య, నాగేశ్వర్‌రావు, గుండు శ్రీను పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డులకు స్వెట్టర్ల పంపిణి

*కేసముద్రం, నవంబర్ 17, ప్రభాతవార్త*

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చెక్‌పోస్టులో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డులకు కొత్త స్వెట్టర్లను మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు



అందజేసారు. ఈమేరకు మార్కెట్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ ఈ సీజన్‌లో చలి తీవ్రంగా ఉండడం వల్ల సెక్యూరిటీ గార్డుల రక్షణను ధృష్టిలో ఉంచుకొని స్వెట్టర్లు అందజేయడం జరుగుతున్నదన్నారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ సిబ్బంది మాందాటి యాకాంబరం, మునికుంట్ల కన్నయ్య, సంగినేని కిరణ్‌కుమార్, ఎర్రోజు రవి, గుండు రాజు, వార్డెల్లి చంద్రమోహన్, ఇస్లావత్ రాజు, కొమ్ము రాజులకు కొత్త స్వెట్టర్లు అందజేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార ్యదర్శి రాజు, సూపర్‌వైజర్ రాజేందర్, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణి

*గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన కొత్తూరు నర్సయ్య కుటుంబ సభ్యులను కాంగ్రెస్‌పార్టీ, టిఎంఎం ప్రతినిధులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా బియ్యం అందజేసారు. గూడూరు బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందజేసారు. తెలంగాణ మాలమహానాడు మండల అధ్యక్షుడు చీదురు హరీష్ ఆధ్వర్యంలో కూడా నర ్సయ్య కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ ్యం అందజేసారు. దోమ ఉపేందర్, రమేష్, స్టాలిన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పెన్షన్ మొత్తాన్ని పెంచాలి

*గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త*

దివ్యాంగులకు ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్ మొత్తాన్ని రూ.6 వేలకు పెంచాలని ఎమ్మెర్పీ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్యామాదిగ, విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు చెలగోల వెంకన్నలు డిమాండ్ చేసారు. విహెచ్‌పిఎస్ గూడూరు మండల కమిటి నూతన కార్యవర్గ ఎన్నిక సందర్భంగా గురువారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పెన్షన్ మొత్తాన్ని పెంచాలనే డిమాండ్‌తో ఈనెల 26న హైదరాబాద్‌లో చేపడుతున్న బహిరంగ సభకు మండలంలోని దివ్యాంగులందరు తరలి రావాలని కోరారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేసారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి, విహెచ్‌పిఎస్ నాయకులు పాశం సాంబయ్య, మైదం రవి, హెచ్చు శివకృష్ణ, ఎండి పాష, కత్తి అశోక్, బానోతు సోమన్న, చాగంటి మల్లయ్య, మొలుగూరి కుమార్ పాల్గొన్నారు.

**విహెచ్‌పిఎస్ నూతన కార్యవర్గం....**

వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పిఎస్) మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నిక గురువారం జరిగింది. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా గుర్రం ప్రభాకర్, రుద్ర తిరుపతి, ఉపాధ్యక్షుడిగా బుడిగె శ్రీరాములు, అధికార ప్రతినిధిగా ముత్యం ముక్తీశ్వర్, కార్యదర్శులుగా గుగులోతు లీల, కాయితోజు వెంకటేశ్వర్లులను ఎన్నుకున్నట్లు జిల్లా నాయకులు ప్రకటించారు.




## మహిళ దారుణ హత్య

*కేసముద్రం, నవంబర్ 17, ప్రభాతవార్త*

మండలంలోని వెంకటగిరి గ్రామంలో ఓ వివాహిత దారుణ హత్యకు గురైంది. గ్రామంలో గురువారం రాత్రి జరిగిన ఈ సంఘటన కలకలం రేపింది. స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.



వెంకటగిరి గ్రామానికి చెందిన కత్రి అమృత (45)ను గుర్తు తెలియని వ్యక్తులు గొడ్డలితో నరికి హత్య చేసారు. సమాచారం అందుకున్న కేసముద్రం ఎస్ఐ రమేష్‌బాబు తన సిబ్బందితో కలిసి హుటాహుటిన వెంకటగిరి గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. కత్రి చాంద్, అమృత దంపతుల కొడుకు, కోడలు మధ్య గత కొంత కాలంగా కొనసాగుతున్న గొడవల నేపథ్యంలోనే అమృత హత్య జరిగినట్లు ప్రాథమికంగా అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నదని, ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

## ఎమ్మెల్యేను విమర్శించడాన్ని తీవ్రంగా ఖండించాలి

*గార్ల, నవంబర్17 ప్రభాతవార్త:*

నియోజకవర్గం అభివృద్ధి కోసం అహరి ్నషలు కృషి చేస్తు అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బాణోత్ హరిసింగ్‌నాయక్‌లను విమర్శించే ము ందు స్థాయి, అర్హతలను తెలుసుకోవాలని టిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక తెలంగాణ కోసం ఉద్యమాలు చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పించారన్నారు. ఉద్యకారుడు అనే కదా నాగేశ్వరరావుకు ఇల్లందు వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మన్ పదవి కల్పించిందన్నారు.



పదవిఅలంకరించి పార్టిని విమర్శించడం సరికాదని, స్వలాభం కోసం పార్టికి రాజీనామా చేసి ఎమ్మెల్యేను విమరి ్శంచడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదని తగిన గుణపాఠం చెప్తామని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో పార్టి ప్రధాన కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు ఖధీర్‌బాబా, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, సర్పంచ్‌ల సంఘం అద్యక్షులు ధరావత్ సక్రు, వేటవెంకటేశ్వర స్వామి ఆలయచైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఎస్టిసెల్ అద్యక్షులు మాళోత్ రమేష్, మైనార్టి సెల్ అద్యక్షులు షఫియుద్దిన్, డాక్టర్స్ కోరం అద్యక్షులు చంద్రశేఖర్, రెడ్డిమల్ల ఉమేష్, గద్దెపాటి నరసింహరావు, సీనియర్ నాయకులు పల్లెబోయిన లింగయ్య, అలవాల శ్రీనివాస , వినోద్, బన్సి లాల్, తదితరులున్నారు.

## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ. 48.50 లక్షలు

*మల్యాల, ప్రభాత వార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలోని హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కించారు. ఈ సందర్భంగా వివిధ హుండీలలో భక్తులు కానుకల రూపేనా సమర్పించిన వాటిలో నగదు ఆదాయం రూ. 48 లక్షల 50 వేల 566 ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారి వెంకటేష్ తెలిపారు.

# శివునిపల్లిలో రోడ్లకు గుంతలు.. పట్టించుకోని అధికారులు



**స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త :**
ఘన్‌పూర్ మండలంలోని శివునిపల్లి గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డువేసి దాదాపు సంవత్సరం కాకముందే అంబేద్కర్ విగ్రహం వద్ద గెస్ట్‌హౌజ్ ముందు, రైల్వేసేటషన్ , మసీద్ మూలమలుపు ముందు రోడ్డు గుంతలుపడి ప్రజలుప్రమాదాల బారిన పడుతున్నారని అధికారుల దృష్టికి, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం బాధాకరమని ఉమ్మడి వరంగల్‌జిల్లా కాంగ్రెస్‌పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ అన్నారు. గురువారం సతీష్ ఆధ్వర్యంలో రోడ్డు గుంతలపైన పూలుచల్లి నిరసన వ్యక్తంచేశారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధిలో నాల్గవ స్థానం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం ఉందని ఎమ్మెల్యే రాజయ్య చెప్పినట్లు అభివృద్ధి నాల్గవ స్థానంలో ఉందోలేదోగాని అవినీతిలో మాత్రం రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని విమర్శించారు. అభివృద్ధి పేరుమీద పర్సంటేజీ రూపంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పంపకాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. తెరాస నాయకులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బహిరంగచర్చకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. గత కాంగ్రెస్ ప్రభ్తువం చేసిన పనులు తప్ప తెరాస ప్రభుత్వం చేసింది ఏమీలేదన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేసి జల్లా మంత్రి దయాకర్‌రావును రెండుసార్లు అడ్డుకోవడం జరిగితే తప్ప పనులు కాలేదని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డుబాగుచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల మల్లేశం, కోలా శ్రీనివాస్‌గౌడ్, సోమయ్య, జంపాల శ్రీనివాస్, రాజేష్‌రెడ్డి, మామిండ్ల శ్రీనివాస్, నాగబండి సంతోష్, ఎస్టీసెల్ జిల్లా నాయకులు సుమన్‌నాయక్, యాదగిరిగౌడ్, అంచూరి శ్రీరాములు, గుండు నరేష్, గణేష్‌పాషా పాల్గొన్నారు.

## కేయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా ఆచార్య టి.శ్రీనివాసరావు

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు17 ప్రభాతవార్త :**
కేయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా దూరవిద్య కేంద్ర సంచాలకులు ఆచార్య టి.శ్రీనివాసరావు నియామకమయ్యారు. ఆచార్య శ్రీనివాసరావు ఆచార్య వెంకట్రామరెడ్డి నుంచి గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. 1992సంవత్సరంలో విశ్వవిద్యాలయంలో ప్రవేశించిన ఆచార్య శ్రీనివాసరావు వివిధ హోదాలోపనిచేశారు. దూరవిద్య కేంద్ర సంయుక్త సంచాలకులుగా, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా పనిచేశారు.



ప్రస్తుతం సెల్ఫ్ ఫైనాన్స్ కోర్స్ సంచాలకులుగా, దూరవిద్యకేంద్ర సంచాలకులుగా కొనసాగుతున్నారు. ఆచార్య శ్రీనివాసరావు గతంలో సింగపూర్, కొరియా, మలేషియా దేశాలను పర్యటించారు. ఆచార్య టి.శ్రీనివాసరావును పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# తెలంగాణ క్రీడా ప్రాంగణాల లక్ష్యాలను సాధించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, ప్రభాతవార్త:**
తెలంగాణ క్రీడా ప్రాంగణాల లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో క్రీడా ప్రాంగణాల లక్ష్యాలను సాధింపుపై సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైమరీ స్కూల్, మల్టీ ప్రైమరీ స్కూల్, జెడ్పీ పాఠశాలలు, కమ్యూనిటీ హాలు, సబ్‌సెంటర్స్, జాతర స్థలాలు దాతలు ఇచ్చిన స్థలాలలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయవచ్చన్నారు. ప్రతి ప్రాంగణానికి స్థలం ఎంపిక కాగానే బోర్డులు పెట్టాలన్నారు. క్రీడా ప్రాంగణ ఏర్పాటుకు అధికారులందరూ సంయుక్తంగా, సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి స్థలాలను గుర్తించి వెంటనే ఫొటోలు తీసి అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్, జెడ్పీ సీఈవో రమాదేవి, డీఆర్డీవో సన్యాసయ్య, ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, మండల ప్రత్యేకాధికారులు, 17 మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త**
చదువుల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల విద్యాశాఖాధికారి రత్నమాల అన్నారు. చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రైమెరి లెవల్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఎంఇవో ఆకస్మికంగా సందర్శించారు. కాంప్లెక్స్ సమావేశాలు ఎలా నిర్వహిస్తున్నారో తెలుసుకున్నారు. అందుకు సంబందించిన రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఇవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇందుకోసం ఉపాధ్యాయులు తగు ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థుల యొక్క సామార్థ్యాన్ని గుర్తించి దానికి అనుగుణంగా విద్యాబోధన చేయాలన్నారు. ప్రతి తరగతి గదిలో లైబ్రెరి పిరియెడ్ ఉండేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రజిని, మల్లయ్య, రిసోర్స్ పర్సన్ రవి, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, రమేష్, నర్సింహారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీహరి, గంగాధర్, ఓంప్రకాష్ పాల్గొన్నారు.



# వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్‌లో డిజిటల్ సేవలు

### ప్రారంభించిన చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు




**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన డిజిటల్ బ్యాంకింగ్ ఆధునిక సేవలలో భాగంగా అన్ని కమర్షియల్ బ్యాంక్‌లు ప్రస్తుతం అందిస్తున్న ఆర్‌టీజీఎస్, నెఫ్ట్, ఐఎంపీఎస్, యూపీఐ సేవలు వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్‌లో కూడా ప్రవేశపెట్టాలని ధృఢ సంకల్పంతో, సహకార రంగంలో ఉన్న అర్బన్ బ్యాంక్‌కు ఆ సేవలు అందించడానికి ఎన్నో అవరోధాలుంటాయనే విషయం మనందరికీ తెలుసు, అయినప్పటికీ ఆర్‌బీఐ, ఎన్‌పీసీఐ వారితో అవిశ్రాంత ప్రయత్నాలు చేసి వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఖాతాదారులకు కూడా ఆధునిక సేవలు అందించాలనే లక్ష్యంతో ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం, వాట్సాప్‌పే వంటి సేవలతో, ఐఎంపీఎస్ సేవలను అందించడానికి రెగ్యులేటరీ అథారిటీ నుంచి అనుమతి సాధించడం జరిగిందని ఇందులో భాగంగానే గురువారం ఆ డిజిటల్ సేవలను స్వయంగా బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో బ్యాంక్ పాలకవర్గం సభ్యులు, బ్యాంక్ ఐసీ, సీఈఓ ప్రసాద్, ఈఓ సత్యనారాయణ రావు, ఎం. వేణుగోపాల్, మంద స్వప్న, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై సమన్వయ పరచాలి

### రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ డా.మహ్మద్ అమీర్




**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టంపై సమన్వయ పరిచే విధింగా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ డా.మహ్మద్ అమీర్ అన్నారు. గురువారం హనుమకొండ కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో రెవిన్యూ తదితర శాఖలో సమాచార హక్కు చట్టం కేసుల దర్యాప్తు అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి విచారణ జరిపారు. ప్రజలకు అందుబాటులో కేసుల పరిష్కారం కోసం జిల్లాల్లో ప్రత్యేక క్యాంప్ నిర్వహించడం జరుగుతందని అందులో భాగంగానే హన్మకొండలో 21 పెండింగ్‌లో ఉన్న కేసులను విచారించారు. వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కారం చేయాలని ప్రజా సమాచార అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గతంలో సమాచార హక్కు చట్టం కేసులు హైదరాబాద్ నగరం నుండే విచారణ నిర్వహించేదని అందువల్ల దరఖాస్తు దారులు రావడం కోసం తీవ్ర ఇబ్బందులు పడే వారని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వారి కోసం జిల్లాల్లో విచారణలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అధికారి వాసుచంద్ర, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ ప్రకాష్, ప్రజా సమాచార అధికారులు, రెవిన్యూ, మున్సిపల్, రిజిస్ట్రేషన్‌శాఖల అధికారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసీ అందించిన మంత్రి దయాకర్‌రావు



**పాలకుర్తి, నవంబరు17 ప్రభాతవార్త :**
మండలంలోని తొర్రూరు గ్రామ వార్డుసభ్యుడు బి.భద్రయ్య తల్లి వీరలక్ష్మి అనారోగ్యానికి గురికావడంతో ఆస్పత్రి వైద్యఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ రూ.1.50లక్షలు ఎల్ఓసీని గురువారం పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అందచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పి.పుస్కూరి శ్రీనివాసరావు, టీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్ పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలను సందర్శించిన అధికారి



**కేసముద్రం, నవంబర్ 17, ప్రభాతవార్త**
మండలంలోని కల్వల గ్రామంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ మోడల్‌స్కూల్‌ను జిల్లా బాలికల అభివృద్ధి అధికారి విజయకుమారి గురువారం సందర్శించారు.మోడల్‌స్కూల్‌లోని వసతి గృహాన్ని ప్రారంభించకపోవడం పట్ల ఇటీవల గ్రామ సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో గురువారం జిల్లా అధికారిణి సందర్శించారు. వసతిగృహాన్ని ప్రారంభించకపోవడానికి గల కారణాల గురించి ఆరా తీసారు. ఈ సందర్భంగా అధికారిని విజయకుమారి మాట్లాడుతూ వసతిగృహ భవనాన్ని త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని తెలిపారు.